నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 14 జూన్ 2023



గ్రామంలో సెల్ టవర్ వద్దంటూ మహిళల ధర్నా

నవతెలంగాణ-హత్నూర

గ్రామంలో సెల్ టవర్ నిర్మాణం చేపటొద్దని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని సాదుల్లనగర్ మహిళలు మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో సెల్ టవర్ నిర్మిస్తే రేడియేషన్ వల్లే అనేక రోగాలు వచ్చే ప్రమాదమున్నదన్నారు. కాగా గ్రామంలో గతంలోనే ఎయిర్టెల్ సెల్ టవర్ నిర్మాణానికి ప్రయత్నించగా డీపీఓకు ఫిర్యాదు చేశామన్నారు. దీంతో వెంటనే టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలని ఎంపీడీఓకు సూచించగా.. పంచాయతీ కార్యదర్శి సుల్తానా పనులు నిలిపివేయాలని నోటీసులు కూడా ఇచ్చారన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం ఆ నోటీసులను పట్టించుకోకుండా నిర్మాణ పనులు చేపడుతున్నారని.. ఇది ఎంతవరకు సమంజసమన్నారు. రేడియేషన్ వల్ల అనేకమైన రోగాలు వచ్చే ప్రమాదం ఉన్నదని.. కాబట్టి గ్రామానికి 500 మీటర్ల దూరంలో ఎక్కడైనా నిర్మించుకోవాలన్నారు. నిర్మాణం పనులు ఆపకుంటే మాత్రం ఎయిర్టెల్ యాజమాన్యానికి సరైన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలిపి వేయాలని కోరారు. కార్యక్రమంలో పెంటమ్మ, లలిత, శామమ్మ, స్వప్న, శంకరమ్మ, నరసమ్మ, స్వప్న, పల్లవి, భవాని, మల్లమ్మ అనసూయ, చంద్రకళ, ఇతర మహిళలు పాల్గొన్నారు.

ఏకాలమైనా.. మంచినీళ్లు

- ఉద్యోగ, రాజకీయాల్లో మహిళలకు రిజర్వేషన్లు
- రూ.12 లక్షల మంది ఆడబిడ్డల పెళ్లిళ్లకు సాయం
- 13 రాష్ట్రాల్లో లేని బీడీ పెన్షన్ తెలంగాణలో ఇస్తున్నాం
- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు











నవ తెలంగాణ-దుబ్బాక

'కాంగ్రెస్ హయాంలో ఎండాకాలమొచ్చిందంటే మహిళలు బిందెలు పట్టుకొని బోర్లకాడ లైన్లు కట్టేటోల్లు. దుబ్బాకలో వారం రోజులకొకసారి కూడా మంచినీళ్లు వచ్చేవి కావు. మంచినీళ్లు రాక తిప్పలు పడేటోళ్లు. నేడు ఏ కాలమైనా ప్రతిరోజు దుబ్బాకలో ఇంటింటికీ తాగునీరు వస్తుంది. బీడీలు చేసే 13 రాష్ట్రాల్లో ఇయ్యని బీడీ పెన్షన్ తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మికులకు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2016 అందిస్తున్నది. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ ఏర్పాటు చేశాం. పోలీసు ఉద్యోగాల్లో మహిళ రిజర్వేషన్‌లు, రాజకీయాల్లోనూ మున్సిపల్ చైర్ పర్సన్, ఎంపీపీ, ఏఎంసీ చైర్మన్... ఇలా ఎన్నో పదవుల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి వారి కీర్తిని పెంచిన ఘనత సీఎం కేసీఆర్ సర్కారుదేని' అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవ అన్న కార్యక్రమానికి మంత్రి హరీష్ రావు ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల ఆరోగ్యానికి కేసీఆర్ సర్కారు ఎంతో ప్రాధాన్యతనిస్తోందన్నారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, త్వరలో న్యూట్రిషన్ కిట్, ఆరోగ్యలక్ష్మి ఆరోగ్య మహిళ, మహిళలకు వడ్డీలేని రుణాలు, బిందెలు మోసే పని లేకుండా నేడు ఇంటింటికి మంచి నీటిని అందిస్తున్నది కేసీఆర్ సర్కార్ అని స్పష్టం చేశారు. దుబ్బాక ప్రాంతంలోని కూడవెల్లి వాగు ఎండాకాలంలో ఇంత ముందుకెప్పుడైనా పారిందా అని ప్రశ్నించాడు. నేడు ఎర్రటి ఎండల్లో కూడవెల్లి వాగులో నీల్లున్నాయంటే ఇది కేసీఆర్ కృషివల్లే సాధ్యమైందన్నారు. దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ పీహెచ్ సిలో ప్రతి మంగళవారం మహిళల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు సాయం చేశామని, తెలంగాణ ఏర్పడ్డాకే ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని విధాలా అభివృద్ధి చేసుకున్నామని, 70 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని వెల్లడించారు. అంగన్వాడీలకు బిజెపి పాలిత రాష్ట్రాల్లోకంటే అత్యధికంగా తెలంగాణలో రూ.13,500 వేతనంగా అందిస్తున్నామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా నాడు 13 లక్షలు పండిస్తే నేడు 62 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను పండిస్తున్నామని తెలిపారు. పోయిన యాసంగిలో 47 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించామని చెప్పుకొచ్చారు. ఇతర రాష్ట్రాల నుంచి నాట్లేసెందుకు ఇక్కడికి వస్తున్నారంటే తెలంగాణ ఎంత అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు నిజాన్ని ప్రచారంలో పెట్టకపోతే అబద్ధం రాజ్యమేలుతుందన్నారు. గత పాలకుల హయాంలో ఏం జరిగింది, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఏమి అభివృద్ధి సాధించామన్నది ఊరూరా చర్చించాలని కోరారు. సీఎం కేసీఆర్ చేసిన మంచి పనులను పదిమందికి చెప్పాలన్నారు. పని చేసే వారిని దీవించండని వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ సర్కారుకే మరోసారి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. 'మహిళా సోదరీమణులు ఒక్కసారి ఆలోచించండి. అలవికాని హామీలను నమ్మి ఆగమైపోయినం. ఈ రెండేళ్లలో ఏమన్న చేసిండా. మాటలు కోటలు దాటుతయి... చేతలు గడప దాటవు. దుబ్బాక అభివృద్ధికి కృషి చేస్తుంది కేసీఆర్ సర్కారు అయితే తానే చేస్తున్నట్లు చెప్పుకుంటున్నాడు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు' అని తెలిపారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు అన్నింటా రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ దన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ను సీఎం కేసీఆర్ సర్కార్ అభివృద్ధి చేసిందన్నారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. సంక్రాంతి ముందు గంగిరెద్దుల వలే ఎన్నికల ముందు వచ్చేటోళ్లను నమ్మవద్దన్నారు. అనంతరం ఉత్తమ మహిళా కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, అంగన్వాడి టీచర్లు, మెప్మా సి ఓ రేణుకను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తో కలిసి మంత్రి హరీష్ రావు శాలువాలు కప్పి సన్మానించారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,డిఆర్డిఓ పిడి చంద్రమోహన్ రెడ్డి,డిడబ్ల్యుఓ రాం గోపాల్ రెడ్డి,డిపిఓ దేవ కీదేవి,ఆర్డీవో రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూ మిరెడ్డి,వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, ఎంపీడీవో భాస్కర శర్మ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, రొట్టె రాజమౌళి, హార్డ్ వర్కర్ పండు, డి.ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు ప్రభుత్వం కృషి

నవతెలంగాణ దుబ్బాక రూరల్

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రభుత్వం అందించే రుణాలను మహిళ సంఘాల సభ్యులు వినియోగించుకుని వారి కుటుంబాలు మరింత ఆర్థిక వృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దుబ్బాక మండల కేంద్రంలోని కోమటిరెడ్డి రజినీకాంత్‌రెడ్డి పంక్షన్ హాల్లో తెలంగాణ మహిళా సంక్షేమ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలల ఆర్థిక వృద్ధికి ప్రభుత్వం నుంచి ఎల్లవేళలా సహాయ సహకారాలను మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. మహిళలను సంఘాల ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తదనంతరం దుబ్బాక నియోజకవర్గానికి ప్రభుత్వం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన 20 కోట్ల బ్యాంకు రుణాల జంబో చెక్కును మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపీ ,జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఏపీఎంలు సీఎం కేసీఆర్ , మంత్రి హరీశ్ రావ్,మెదక్ ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు సభాప్రాంగణం అంత బతుకమ్మ పాటలకు మహిళలంతా కలిసి డ్యాన్సు చేయడంతో కోలాహలంగా మారింది. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, డిఆర్డిఓ చంద్రమోహన్ రెడ్డి, డిపిఓ దేవకీదేవి, డిడబ్ల్యు ఓ రాంగోపాల్ రెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ రవీందర్, జిల్లా, మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ మహిళా సమాఖ్య లీడర్లు, వీవోఏలు, సీసీలు, మహిళ ఉద్యోగులు ఉన్నారు.

దేవాలయాల, రిజర్వాయర్ల ఖిల్లాగా సిద్దిపేట జిల్లా

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లా దేవాలయాల, రిజర్వాయర్ల ఖిల్లాగా మారిందని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని గణేష్ నగర్ శ్రీ ప్రసన్నాంజనేయ దేవాలయ ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీరామ కళ్యాణ మండపం నిర్మాణానికి ఆయన మంగళవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. తెలంగాణ ఏర్పడక ముందు సిద్దిపేట జిల్లాలో ఒక్క రిజర్వాయర్ లేదని సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో జిల్లాలో 5 రిజర్వాయర్లను నిర్మించుకున్నామన్నారు. ఇప్పటికే సిద్దిపేట విద్యకు నిలయంగా మారిందన్నారు. అన్ని రకాల చదువుల విద్యాలయాలను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. సిద్దిపేటలో టిటిడి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని టీటిడి బోర్డు చైర్మన్ సుబ్బిరామిరెడ్డిని ఇటీవల కలవడం జరిగిందన్నారు. ఆయన సైతం సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలోనే సిద్దిపేట కోమటి చెరువు వద్ద 6 ఎకరాలలో 25 కోట్లతో నిర్మించనున్న స్వామి ఆలయానికి శంకుస్థాపన చేయబోతున్నామన్నారు. ఇప్పటికే సిద్దిపేటలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంతో పాటు శ్రీరాముల వారి దేవాలయాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం వాకింగ్‌తో పాటు యోగ, ప్రాణామయం చేయాలన్నారు. సిద్దిపేటలో వేయి పడకల ఆసుపత్రిని ప్రారంభించకపోతున్నామన్నారు. గుండె, క్యాన్సర్ కు సంబంధించిన వైద్య సేవలను ఉచితంగా ఇకముందు సిద్దిపేటలోనే అందించబోతున్నామన్నారు. చెత్త లేని పరిశుభ్రమైన సిద్దిపేట గా మార్చుకున్నామన్నారు. నాలుగు నెలల లోపే ఈ కళ్యాణ మండపాన్ని పూర్తిస్థాయి సదుపాయాలతో నిర్మించి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆలయ అర్చకులు రమణాచార్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కడవేర్గు రాజనర్సు, మా రెడ్డి రవీందర్ రెడ్డి, పూజల వెంకటేశ్వరరావు చిన్న, శేషు కుమార్, పెసరు రాజు, బుస శ్రీనివాస్, సత్యనారాయణ, శోభా రఘురాం, సద్ది నాగరాజు రెడ్డి, సాయన్న గారి సుందర్, మాదూరి కిట్టు, లిఖిత్, బాల్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సిద్దిపేట బిడ్డలకు సిద్దిపేటలోనే ఉద్యోగాలు చేసే అవకాశం రావడం సంతోషం, సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ చొరవ తీసుకుని జిల్లాలోనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేట పోలీసు కన్వెన్షన్ సెంటరులో ఈరోజు ఉదయం ప్రముఖ 15 ఐటీ కంపెనీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్త జిల్లాలు ఏర్పాటు కావడంతో జిల్లా కేంద్రమైన సిద్దిపేట ఐటీ టవర్ రావడం సంతోషంగా ఉన్నదని తెలిపారు. మీ కెరీర్‌తో ప్రారంభమై.. మీ జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరాలని, గతంలో ఏం చేశారనే-గ్యాప్ ఎందుకుందనే అంశం ఐటీ సెక్టారులో అడిగే ఆస్కారం ఉన్నందున ముందు ఈ ఐటీ హబ్ లో ఉద్యోగ అవకాశం పొందితే మీ కెరీర్ గ్యాప్ లేకుండా ఉంటుందని చెప్పుకొచ్చారు. సిద్దిపేటలో సైతం 718 సీటింగ్ కెపాసిటీతో నిర్మించిన ఐటీ టవరులో ప్రముఖ ఐటీ కంపెనీలు భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉన్నదన్నారు. రూ.63 కోట్ల వ్యయంతో సిద్దిపేటలో ఐటీ టవర్ నిర్మాణం చేపట్టినట్లు, ఈ నెల 15వ తేదీన ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. షిఫ్టు బేస్డుగా 718 మంది ఉద్యోగులు ఉంటారని, రెండు షిఫ్టులకు 1436 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు పద్ధతులు స్టేజ్-1లో 718, స్టేజ్-2 లో మరో వెయ్యి మందికి ఉద్యోగాలు రానున్నాయన్నారు. ఈ నెల 15వ తేదీన సిద్దిపేటలో ఐటీ హబ్ ప్రారంభం అవుతుందని మంత్రి వెల్లడించారు. ఈ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందే ఉద్యోగార్థులకు టాస్క్ ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు, కేవలం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో శిక్షణ ఇచ్చే టాస్క్-తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతీ బ్యాచ్‌లో 150 మంది నిరుద్యోగ అభ్యర్థులకు 45 రోజులు పాటు టాస్క్ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందన్నారు. టాస్క్ శిక్షణ పొందిన తర్వాత ఎక్కడైనా ఐటీ తదితర రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందొచ్చని మంత్రి వెల్లడించారు. ఇవాళ 718 మంది ఉద్యోగార్థులను ప్రముఖ కంపెనీలు ఎంపిక చేసుకుంటాయని, అన్నీ చదువులు సిద్దిపేటలో ఉన్నాయని, ఇప్పటికే సిద్దిపేట విద్యా క్షేత్రంగా నిలిచిందని, ఇవాళ్టి నుంచి ఉద్యోగాల హబ్‌గా మారిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాల పునర్ వ్యవస్థీకరణతో తప్పిన ఇబ్బందులు

నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లాల పునర్ వ్యవస్థీకరణతో వివిధ పనులపై సంగారెడ్డికి వెళ్లే బాధలు తప్పాయని, నేడు ఆర్ అండ్ బీ ఎస్‌ఈ కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో చిన్నచిన్న పనుల కోసం 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న సంగారెడ్డికి పోయే వారమని, నేడు సిద్దిపేటలో పంచాయతీరాజ్ శాఖ , ఆర్ అండ్‌బి, విద్యుత్, ఇరిగేషన్ శాఖల ఎస్ ఈ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పయని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతోటి వీటిని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. పోలీస్ కమిషనరేట్ ను ఏర్పాటు చేసుకున్నమని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీని కూడా ఏర్పాటు చేసుకున్నమని, అభివృద్ధికి పది అడుగుల ముందే ఉన్నామని, 50 సంవత్సరాల భవిష్యత్తు కోసం ఆలోచించి పనిచేస్తు అని అన్నారు. 500 ఎకరాలలో అర్బన్ పార్కును ఏర్పాటు చేసుకోబోతున్నామని, ఫారెస్ట్ వారి సహకారంతో ఆరు కోట్ల రూపాయలతో మెగా నర్సరీని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, 440 కె.వి రెండు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేసుకున్నామని, సిద్దిపేటకు రెండవ రింగ్ రోడ్డును నిర్మాణం చేసుకుంటున్నామని అన్నారు. వసంత నాయక్ మొదటి ఆర్ అండ్ బి ఎస్ ఈ అధికారిగా రావడం సంతోషంగా ఉందని , ఈయన గతంలో యాదాద్రిలో పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు రాము, వెంకటేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

- కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల్లో పేదలకు ఉచితంగా 25శాతం సీట్లు ఇవ్వాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో నర్సరీ నుంచి మొదలుకొని పదో తరగతి వరకు వేలు, లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని.. ఈ అధిక ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో మంగళవారం జరిగిన కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మానిక్ మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలల్లో పుస్తకాల పేరిట భారీగా దోపిడీ చేస్తుంటే విద్యాశాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎల్‌కేజీకే రూ.లక్ష దాకా ఫీజు వసూలు చేస్తున్నారని ఆలోచించారు. మూడు నాలుగేళ్ల పసివారు సంవత్సరం మొత్తం బడికి వెళ్లినా తెలుగు వర్ణమాల, ఆంగ్లంలో ఆల్ఫబెట్స్ కూడా సరిగా నేర్చుకోలేదు.. అలాంటిది నాల్గు అక్షరాలు నేర్పించడానికి రూ.లక్ష ఫీజు వసూలు చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. ద్వితీయ శ్రేణి కార్పొరేట్ స్కూలు, పేరున్న ప్రైవేటు విద్యాసంస్థలవారు ఎల్‌కేజీకి రూ.40 వేల దాకా వసూలు చేస్తున్నారన్నారు. గ్రామీణ, చిన్న చిన్న పట్టణ ప్రాంతాల్లో రూ.30 వేల నుంచి రూ.80 వేలు తీసుకుంటున్నారన్నారు. విద్య సంస్థలోని దుకాణాలు తెరిచి యూనిఫామ్, షూ, టెక్స్ట్, నోట్స్ బుక్స్‌ను నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతూ వ్యాపారం చేస్తున్నారన్నారు. పేరున్న విద్యాసంస్థలు బిల్డింగ్ ఫండ్‌ను కూడా వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రతి సంవత్సరం డెవలప్మెంట్ చార్జీల పేరుతో 15 నుంచి 20శాతం అధిక ఫీజులను వసూలు చేస్తున్నారన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం పేద పిల్లలకు ఉచితంగా 25 సీట్లు ఇవ్వాలని ఉన్నప్పటికీ.. ఏ విద్యాసంస్థల్లో అమలు కావడం లేదన్నారు. ప్రైవేటు పాఠశాలలు వివిధ రకాల పేర్లు ఈ టెక్నో, ఈ లర్నింగ్, గ్లోబల్, స్మార్ట్, ఈ స్మార్ట్, ఐఐటీ, నీట్, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఇంటర్నేషనల్ పేర్లను జోడిస్తూ ఇంటిగ్రేటెడ్ కోర్సులు నిర్వహిస్తున్నామని అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. విద్యను ఒక వ్యాపారంగా మార్చడంతో.. అట్టడుగు వర్గాలకు వారికి అందని ద్రాక్షలా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఈ ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా 25శాతం సీట్లు ఇవ్వాలన్నారు. విద్య వ్యాపారంగా మార్చుతున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఇతర ప్రజా సంఘాలతో కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దాస్ తదితరులు పాల్గొన్నారు.

జీపుజాతను విజయవంతం చేయాలి



- దుబ్బాకలో వాల్‌పోస్టర్ విడుదల చేసిన టీచర్స్‌అండ్‌హెల్పర్స్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ లక్ష్మి

నవతెలంగాణ దుబ్బాక రూరల్

ఏళ్ల తరబడి అంగన్వాడీలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి సీఐటీయూ ఆధ్వర్యంలో జూన్ 16న ఆదిలాబాద్‌లో రాష్ట్ర జీపుజాత ప్రారంభమై.. జూలై 10న అన్ని జిల్లా కేంద్రాలకు చేరుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క అంగన్వాడీలు విజయవంతం చేయాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ లక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం దుబ్బాక మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట జీపుజాత వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రం పెంచిన పెండింగ్ వేతనాలు 2018 అక్టోబర్ నుండి చెల్లించాలన్నారు. బడ్జెట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మినీ అంగన్వాడీ వర్కర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించాలన్నారు. ఈ కేంద్రాలలో ఆయాలను నియమించాలన్నారు. 2017 నుండి పెండింగ్లో ఉన్న టిఎ, డిఎలు, సెంటర్ అద్దెలు, గ్యాస్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీఓ నెం14 ను సవరించి అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జీఓ నెం 19ను సవరించాలన్నారు. గ్రాట్యుటీ టీచర్లకు రూ.3 లక్షలు, హెల్పర్లకు రూ.2 లక్షలు చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ నాటికి చెల్లిస్తున్న వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఐసిడిఎస్‌కు సంబంధం లేని అదనపు పనులు చేయించకూడదన్నారు. కరోనాతో చనిపోయిన వారికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. భాస్కర్, అంగన్వాడీ టీచర్లు పద్మ, అనిత, సరస్వతి, మమత, కల్యాణి, భారతమ్మ, భూలక్ష్మి, బసవరాని, రుక్కవ్వ, రాని, మనెమ్మ, కనకలక్ష్మి, పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు పరుగులు

- రవాణా సదుపాయం లేక పట్టణానికి వెళ్తున్న విద్యార్థులు
- ఏటేటా మూస్తున్న ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలో అన్ని రకాల ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు పంపుతున్నారు. నంగునూరు మండలంలో ఇరవై ప్రాథమిక పాఠశాలలు, పది ప్రాథమికోన్నత పాఠశాలలు, ఎనిమిది ఉన్నత పాఠశాలలు, నర్మేటలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, అక్కెనపల్లిలో తెలంగాణ మోడల్ స్కూల్, నంగునూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాలు, మూడు వసతి గృహాలు ఉన్నాయి. నంగునూరు మండలంలో 24 గ్రామాలు ఉన్నాయి. గతంలో మండల కేంద్రానికి వెళ్లి రావడానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేది. దీంతో కళాశాలకు, పాఠశాలలకు వెళ్లేందుకు అవకాశం ఉండేది. మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గింది. పట్టణాలకు పరిమితమైన ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం గ్రామీణ ప్రాంతాలకూ విస్తరిస్తోంది. దీంతో ఏటేటా పాఠశాలలో పిల్లలు లేక మూసివేస్తున్నారు. దీంతో గతంలో ఉన్న పది ప్రాథమిక పాఠశాలలు, ఒక ఉన్నత పాఠశాల మూసివేశారు. ఒకప్పుడు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు వందలపైగా సంఖ్య ఉంటేనే నేడు వందలోపే విద్యార్థులు ఉన్నారు. 24 గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక 10 గ్రామాలకే పరిమితమయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ పేర్కొన్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో హాస్టళ్లలో ప్రవేశానికి పరుగులు తీస్తున్నారు. నంగునూరు మండల కేంద్రంలో ఏళ్ల తరబడి నడిచిన బాలుర సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులు లేక మూసివేశారు. కొందరు ఉండటంతో హాస్టల్‌ను ఎత్తి వేసి సిద్దిపేటకు తరలించారు. అక్కెనపల్లి మోడల్ స్కూల్లో సైతం ఒకప్పుడు ఎనిమిది వందలకుపైగా ఉన్న విద్యార్థులు ఐదు వందలోపే పరిమితమయ్యారు. అన్ని గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు రవాణా సౌకర్యం లేక పట్టణానికి పరుగులు తీస్తున్నారు. పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు, అన్ని సౌకర్యాలు, వసతులు ఉన్నప్పటికీ విద్యార్థులు పూర్తిగా లేక ప్రభుత్వ పాఠశాలలు బోసిపోతున్నాయి.

బస్సు సౌకర్యం కల్పించాలి



బస్సు సౌకర్యం కల్పించాలని నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ తెలిపారు. కోనాయిపల్లి, వెంకటాపూర్ తదితర గ్రామాలకు అడ్మిషన్ల కోసం వెళితే ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంటే పంపిస్తామని అంటున్నారు. కేవలం నంగునూరు మండల కేంద్రానికి ఆయా గ్రామాల నుండి వచ్చి వెళ్లి రావడానికి బస్సు సౌకర్యం ఉంటే ఇంకా అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉంటుంది.

– కిషన్, కళాశాల ప్రిన్సిపాల్



గురువారెడ్డి చిరస్మరణీయుడు

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



అలుపెరుగని పోరాట యోధుడు కమ్యూనిస్టు వీరుడు ఎడ్ల గురువారెడ్డి పేద ప్రజలలో ఎప్పటికీ చిరస్మరణీయుడే అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి అన్నారు. గురువారెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని విక్టరీ టాకీస్ చౌరస్తా వద్ద డిగ్రీ కళాశాలలో ఉన్న గురువారెడ్డి విగ్రహానికి మంగళవారం పూలమాలవేసి చాడ నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ చదువుకునే రోజుల్లోనే గురువారెడ్డి నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా కొనసాగిన గురువారెడ్డి భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నిర్వహించి వెట్టిచాకిరీ పోవాలని సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. గురువారెడ్డి చురుకైన కమ్యూనిస్టు కార్యకర్తగా పేదల కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. ఆయన 1952లో సిద్దిపేటలో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారని ఇక్కడ సకల సౌకర్యాలు లేకున్నా ఎడ్ల బండిపై నడుచుకుంటూ వెళ్లి అనేక కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఉచిత విద్య వైద్యం కోసం ఎంతో కృషి చేశారన్నారు. గురువారెడ్డి సేవలు నేటికీ మరువలేమన్నారు. కార్యక్రమంలో గురువారెడ్డి తనయుడు ఎడ్ల వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, వర్కింగ్ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు రంగాచారి, సిపిఐ నాయకులు లక్ష్మణ్ ,చంద్రం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బాసర త్రిపుల్ ఐఐటీలో అనుమానాస్పదంగా సెకండియర్ విద్యార్థిని ఆత్మహత్య



నవతెలంగాణ వట్‌పల్లి

బాసర త్రిబుల్ ఐఐటీలో రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం గొర్రెకల్ గ్రామానికి చెందిన వడ్ల వీరన్న భార్య నరసమ్మ వీరన్న దంపతుల కూతురు దీపిక బాసర త్రిబుల్ ఐఐటీలో రెండో సంవత్సరం చదువుతుంది. 15 రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చిన దీపిక వారం పది రోజులుగా ఇంటి వద్ద ఉండి మూడు రోజుల క్రితం బాసర త్రిబుల్ ఐఐటీకి చేరుకుంది. మంగళవారం మధ్యాహ్నం యాజమాన్యం నుంచి మీ కూతురు దీపికకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అంటూ తండ్రి వీరన్నకు ఫోన్ చేసి అడిగారు. ఆమెకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని తండ్రి సమాధానం ఇచ్చారు. మీ కూతురుకు పిట్స్ వచ్చి మూర్ఛ పోవడంతో ఆసుపత్రికి తరలించామని, వెంటనే వచ్చి చూచుకోవాలని సమాచారం ఇచ్చారు. తండ్రి అనుమానించి తెలిసినవారికి ఫోన్ చేయడంతో పాటు టీవీ ఛానల్లో చున్నీతో ఉరి వేసుకొని మృతి చెందినట్లు స్క్రోలింగ్ వస్తుండడంతో కుటుంబీకుల బోరున విలపించారు. దీపిక మృతిని యాజమాన్యం కప్పిపుచ్చి తల్లిదండ్రులకు, కుటుంబీకులకు తప్పుడు సమాచారం చేరవేసిందని గ్రామస్తులు మండిపడ్డారు. దీపిక మృతిపై అనుమానాలు ఉన్నాయని, దీపిక మృతికి యాజమాన్యమే బాధ్యత వహించాలని తెలిపారు. దీపిక మృతిపై నిజానిజాలు తేలాలన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తేనే మృతదేహాన్ని తీసుకుంటామని, లేదంటే అక్కడనే ఆందోళన చేపట్టేందుకు వెనుకాడేది లేదని గ్రామం నుంచి జనాలు తరలి వెళ్లారు. దీపిక మృతిపై వట్‌పల్లి, గొర్రెకల్ గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆడ శిశువు విక్రయాన్ని అడ్డుకున్న అధికారులు



నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణ శివారులోని బూర్గుపల్లి గ్రామ శివారు వద్ద ఒక్కరోజు వయసు గల ఆడ శిశువును రూ.20 వేలకు విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో బాలల పరిరక్షణ విభాగం అధికారులు ప్రొటెక్షన్ ఆఫీసర్ రాజు, శిశుగృహ మేనేజర్ ఝాన్సీ, శిశు గృహ సామాజిక కార్యకర్త రాజారాం వెంటనే బాల రక్షక వాహనంలో సంఘటనా స్థలానికి వెళ్లి అడ్డుకున్నారు. ఈ విషయంపై విచారణ చేయగా మిరుదొడ్డి మండలం మోతే గ్రామానికి చెందిన గొడుగు మంజుల తన ఒక్కరోజు వయసుగల పాపనిని గజ్వేల్‌లో నివాసం ఉంటున్న మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎండి జామిన్, ముంతాజ్ దంపతులకు విక్రయిస్తున్నట్లు తెలిపిందని తెలిపారు. ఇటీవల గొడుగు మంజుల భర్త అనారోగ్యంతో మరణించాడని, ఈ పాప నాలుగో సంతానం కావడంతో పోషించలేక అమ్ముతున్నానని ఆమె సన్నిహితులు దగ్గరి బంధువులు చెప్పడం జరిగిందని తెలిపారు. రెస్క్యూ చేసిన పాపను వైద్య పరీక్షల నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపించామని తెలిపారు. పిల్లలను పోషించలేని పరిస్థితుల్లో ఉన్నవారు పిల్లలను జిల్లా బాలల పరిరక్షణ విభాగానికి అప్పగిస్తే వారి సంరక్షణ బాధ్యతలను ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. పిల్లలు లేని దంపతులు ఎట్టి పరిస్థితులలోనూ పిల్లలను అక్రమంగా తీసుకోకూడదని, ఒకవేళ తీసుకుంటే మానవ అక్రమ రవాణా చట్టం కింద శిక్షార్హులని జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము తెలిపారు.





రైతులకు వరి విత్తనాల చిరుసంచులు అందజేత

నవతెలంగాణ-హత్నూర



ఆర్‌డిఆర్ 1162, ఆర్‌డిఆర్ 1200 అనే రెండు రకాల వరి విత్తనాల చిరు సంచులను మండల పరిధిలోని కొన్యాల గ్రామంలో డాట్ సెంటర్ సంగుపేట శాస్త్రవేత్త డాక్టర్ సరిత రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సరిత మాట్లాడుతూ.. మేలు రకమైన మరి రకాలను సాగు చేయడంతో అధిక దిగుబడి సాధించడమే కాకుండా.. తర్వాత సీజన్లో కూడా వీటిని ఫౌండేషన్ సిడిగా వాడు కోవచ్చున్నారు. ఈ రకం విత్తనాలు వాతావరణ మార్పులను తట్టుకొని అధిక దిగుబడిని ఇస్తాయన్నారు. ప్రస్తుత వాతావరణం బట్టి అధిక దిగుబడి రావడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ స్రవంతి, రైతులు విఠల్ రెడ్డి, మైపాల్, మాధవరెడ్డి, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

నవతెలంగాణ-సంగారెడ్డి



బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలే కాపాడుకుంటామని టీఎస్‌హెచ్‌డిసి చైర్మన్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. కంది మండలం కలివేముల గ్రామానికి చెందిన బంటు శ్రీనివాస్ అనే బీఆర్ఎస్ కార్యకర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. మృతుని కుటుంబానికి సంగారెడ్డి పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం రూ.2 లక్షల బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును చింతా ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతీ సభ్యుడి కుటుంబానికి 'నేనున్నా'నంటూ సీఎం కేసీఆర్ భరోసాగా నిలుస్తున్నారన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ వెన్నుదండగా పార్టీ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి , జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, ఎంపీపీ సరళ పుల్లారెడ్డి, సర్పంచ్ విమల వీరేశం, నందకిషోర్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు(బుధవారం) తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10:00 గంటలకు సంగారెడ్డి పట్టణంలో పీఎస్ఆర్ గార్డెన్స్‌లో వైద్య ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, మెడికల్, నర్సింగ్, పారామెడికల్ కాలేజీల విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలతో సభలు నిర్వహిస్తారన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేస్తారని, ఉత్తమ ఆశా వర్కర్, ఏఎన్ఎం, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఉత్తమ డాక్టర్లకు మేమొంటో, ప్రశంసా పత్రాన్ని అందజేస్తారన్నారు. వైద్య ఆరోగ్య దినోత్సవంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



డంపింగ్‌యార్డ్ లేక చెత్త తరలించే కార్మికులకు ఇబ్బందులు

నవతెలంగాణ-సంగారెడ్డి

డంపింగ్ యార్డ్ లేకపోవడంతో చెత్త తరలించే ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని.. వెంటనే వారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలో అనేక మంది చెత్త తరలించే ఆటో కార్మికులుగా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నారన్నారు. అయితే డంపింగ్ యార్డ్ లేక గత 20 రోజుల నుంచి వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంగారెడ్డి పట్టణంలో రోజుకు 50 నుంచి 70 టన్నుల చెత్త వరకు వస్తుందని.. కానీ అది ఎక్కడ డంపు చేయాలో ఇప్పటివరకు అధికారులు చూపించకపోవడం చాలా దారుణమన్నారు. దీంతో చెత్త తరలించే ఆటో కార్మికులకు ఉపాధి దొరకకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి సంగారెడ్డికి పర్మినెంట్ డంపింగ్ యార్డ్ చూపించాలన్నారురు. లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చెత్త ఆటో యూనియన్ నాయకులు దుర్గయ్య, లక్ష్మన్, మధు, రాములు, మధు, జంగయ్య, వీరేశం, బాలరాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



దుర్గమ్మ ఆలయానికి రూ.2లక్షల విరాళం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం బైపాస్‌లోని దుర్గమ్మ ఆలయానికి ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఆలయ కమిటీ సభ్యులు పట్నం మాణిక్యాన్ని శాలువాతో సత్కరించారు. ఆయురారోగ్యాలతో ఉండాలని, అనుకున్నది సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

భట్రాజులకూ లక్ష రూపాయల సాయం అందించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కుల వృత్తిదారులకు ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల సాయాన్ని భట్రాజు కులస్తులకు కూడా అందించాలని సంగారెడ్డి జిల్లా భట్రాజు సంఘం అధ్యక్షుడు నందిభట్లు నర్సింహ్మరాజు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 10 లక్షలు మంది భట్రాజులు ఉన్నారన్నారు. వారు సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారన్నారు. వారికి సంక్షేమ పథకాల్లో అవకాశం కల్పించడం లేదన్నారు. అన్ని కులాలకు ప్రాధాన్యతిస్తున్న ముఖ్య మంత్రి కేసీఆర్.. మొదటి విడతలో భట్రాజు కులస్తులను కూడా చేర్చాలని విన్న వించారు. విద్యనే నమ్ముకున్న తాము ప్రతి గ్రామ గ్రామాన తిరుగుతూ.. అందరికి అక్షరాభ్యాసం పెట్టించి అక్షరాస్యులుగా మార్చిన ఘనత తమకే దక్కుతుందన్నారు.



కొండారెడ్డిపల్లిని సందర్శించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని కొండారెడ్డిపల్లిని మంగళవారం అందోల్ జడ్పిటిసి ఖదిలాబాద్ రమేష్ సందర్శించారు. ఇటీవల గ్రామంలో నీటి సమస్య ఉందని, కొందరు సమస్యను సృష్టించడంతో దానిని తెలుసుకున్న జడ్పిటిసి రమేష్ అక్కడికి వెళ్లి నీటి సరఫరా ఆపరేటర్లతో మాట్లాడారు. గ్రామంలో ఎలాంటి నీటి సమస్య లేదని ఆయన స్పష్టం చేశారు. మిషన్ భగీరథ నీరు కూడా సక్రమంగా వస్తుందని, కొందరు పని కట్టుకొని సమస్య సృష్టించే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు ఎప్పటికప్పుడు స్పందించి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. బోర్లు చెడిపోతే వెంటనే మరమ్మతులు చేస్తున్నారన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సర్పంచుకు, తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఘనంగా భూముండేశ్వర ప్రథమ వార్షికోత్సవం



నవతెలంగాణ-మునిపల్లి

మండంలోని గార్లపల్లి గ్రామంలో గల భూముండేశ్వర ప్రథమ వార్షికోత్సవాన్ని గ్రామ పెద్దలు, ప్రజలు, గొల్ల కురుమల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పచ్ సుశీలమ్మ మాజీ ఎంపీటీసీ వెంకట రావు పటేల్, శంకరయ్య గొల్ల, కురుమ సంఘం అధ్యక్షులు బాబు, దిడిగా హనుమంతు, ఒగ్గు దస్తయ్య, ఒగ్గు శంకరయ్య, మండల కురుమ యువత ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల మల్లేశం, మాజీ సర్పంచ్ వీరేశం, కృష్ణ విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

- మహిళలు, తల్లి బిడ్డల సంక్షేమమే సమాజ ప్రగతికి తొలిమెట్టు
- విప్లవాత్మక పథకాలతో ఆరోగ్యవంతమైన సమాజానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి
- జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి, మహిళల సాధికారికతకు ముఖ్యమంత్రి కేసీఆర్ పాటుపడుతున్నారని జడ్పీ చైర్‌పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమం కోసం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రగతి నివేదికను సభకు వచ్చిన మహిళలకు సిడిపిఓ రేణుక వివరించారు. ఉమెన్ ఎంపవర్మెంట్‌కు సంబంధించి రూపొందించిన సిడిని ప్రదర్శించారు. మహిళ శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖల ద్వారా గర్భిణీలు బాలింతలు, లోప పోషణ ఉన్న బిడ్డలకు ఏ విధమైన సేవలు అందుతున్నాయన్నది లబ్ధి పొందిన లబ్దిదారులు తమ అనుభవాలను సభలో తెలిపారు. గర్భం దాల్చిన నాటి నుండి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పలు సదుపాయాలను, ప్రభుత్వ ఆసుపత్రి లో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను, తమకు ఏ విధంగా లబ్ధి చేకూరింది అన్న విషయాలను విడమర్చి చెప్పారు. అనంతరం మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళల సంక్షేమం కోసం, పుట్టబోయే బిడ్డల గురించి సూక్ష్మంగా ఆలోచించే ముఖ్యమంత్రి ఉండడం ప్రజల అదృష్టమన్నారు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని, అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తూ పలు విధాల సహకరిస్తున్నారని, ఆశాలు, అంగన్వాడీల శ్రమను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం వారి వేతనాలు పెంచి ప్రోత్సహించిందన్నారు. మహిళలను పారిశ్రామిక రంగంలో ప్రోత్సహిస్తున్నారన్నారు. మహిళల రక్షణ, భద్రత, నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. షీ టీమ్స్ ఏర్పాటుతో మహిళలు స్వేచ్ఛగా నిర్భయంగా చదువుకోవడానికి, ఉద్యోగాలకు వెళ్తున్నారన్నారు. గృహ హింసకు గురవుతున్న వారికి భరోసా, సఖి కేంద్రాల ద్వారా మనోధైర్యాన్నిస్తూ అండదండగా ఉంటుందన్నారు.

రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు సముచిత స్థానం కల్పించిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మహిళలను అన్ని విధాల గౌరవిస్తూ అన్ని రంగాలలో ప్రోత్స హిస్తుందన్నారు. రాష్ట్రంలో గుణాత్మకమైన మార్పు రావాలన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ పలు సంస్కరణలు చేశారన్నారు. డిఆర్‌ఓ నగేష్ మాట్లాడుతూ.. మహిళలకు ప్రతి దశలోనూ ప్రభుత్వం అండగా ఉందన్నారు. తెలంగాణ ఆచరిస్తుంది, దేశం అనుసరిస్తున్నదని.. తెలంగాణకు ఏ రాష్ట్రం సాటి రాదన్నారు. ఆర్డిఓ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాలను 21 రోజులు పండగ వాతావరణంలో జరుపుకుంటున్నామని, ఇది తెలంగాణ సాధించిన గొప్ప విజయమన్నారు.

అనంతరం అంగన్వాడీ టీచర్లు, వర్కర్లను, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలను సన్మానించారు. ఐకెపి మహిళ సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రేణుక, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ లతా, డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యం, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు ఎంపీడీవోలు, ఐకెపి మహిళా సంఘాల మహిళలు, మహిళా ఉద్యోగులు, సెర్ప్ ఉద్యోగులు ,పోలీసులు, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

కేతకి హుండీ ఆదాయం రూ.18.14 లక్షలు

నవతెలంగాణ-ఝరాసంగం



దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని కానుకల రూపంలో సమర్పించిన హుండీ ఆదాయాన్ని మంగళవారం ఉదయం నుంచి మహా మండపంలో లెక్కించారు. రూ.18,14,690 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇంచార్జీ ఇఓ శశిధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటేశం పాలక మండలి సభ్యులు ఎంపీ.నాగన్న,లక్ష్మయ్య, ఆలయ జూనియర్ అసిస్టెంట్ శివకుమార్ అర్చకులు బసవయ్య స్వామి, రాజ రాజేశ్వర సేవ సమితి బృందం, బ్యాంక్ సిబ్బంది పోలీస్ సిబ్బంది, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన, ప్రచురణ నీతిపై వర్క్‌షాప్

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ (జీఎస్బీహెచ్)లో 'పరిశోధన, ప్రచురణ నీతి' అనే అంశంపై రెండు రోజుల కార్యశాలను ఈనెల 15-16 తేదీలలో నిర్వ హించనున్నట్టు కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎస్.రూపలత మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. తత్త్వశాస్త్రం-నీతి, శాస్త్రీయ నిర్వహణ, ప్రచురణ నీతి వంటి అంశాలపై తొలి రోజున, అందరికీ అందు బాటులో ఉండేలా ప్రచురించడం, ప్రచురణ దుష్ప్రవర్తన, డేటాబేసెస్, పరిశోధనా కొలమానాలు అనే అంశాలపై మలి రోజున వక్తలు ప్రసంగిస్తారని ఆమె తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం గీతం వెబ్ సైట్ ను సందర్శించాలని లేదా డాక్టర్ జీఎస్పీవీ బాబు (8121339990)ని సంప్రదించాలని సూచించారు.

మహిళా అభ్యున్నతితోనే సమాజ అభివృద్ధి



నవతెలంగాణ-జహీరాబాద్

మహిళా అభ్యున్నతితోనే సమాజ అభివృద్ధి సాధ్యపడుతుందని.. అందుకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకు వచ్చారని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్‌లో గల ఎస్వీ కన్వెన్షన్‌లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను తీసుకువచ్చిందన్నారు. మహిళల సంకేమానికి వడ్డీ లేని రుణాలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో ఆడపిల్లలు జన్మిస్తే రూ.13వేల నగదుతో పాటు కేసీఆర్ కిట్టును అందజేస్తున్నదన్నారు. అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం, పౌష్టికాహారం, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, ఆరోగ్య లక్ష్మి న్యూట్రిషన్ కిట్, ఆరోగ్య మహిళా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఇవే కాకుండా రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు రిజర్వేషన్‌లు, మార్కెట్ కమిటీల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ.. 2014 ముందు ఉన్న అభివృద్ధిని ఇప్పుడున్న అభివృద్ధిని బేరీజు వేసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు భాగస్వామ్యం కల్పించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడకముందు జిల్లాలో ఏడు రెసిడెన్షియల్ పాఠశాలలో నేడు 51 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మహిళా ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైందన్నారు. నాడు నాటి ప్రభుత్వానికి అడుగడుగున నిరసన తెలిపిన ఘనత ఈ అంగన్వాడి ఆశ వర్కర్లకే చెందుతుందన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రావీణ్యత చాటిన మహిళ అధికారులను అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్డిఓ వెంక రెడ్డి నియోజకవర్గ ప్రత్యేక అధికారి జయదేవ్ ఆర్య, డిఆర్డిఏ అడిషనల్ పీడీ సూర్యారావు ,పశువర్ధక శాఖ జెడి శాంతకుమారి, ఐసిడిఎస్ శాఖ అధికారులు వైద్యశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు చంద్రమ్మ, శానుబాయి, ఎంపీడీవో సుమతి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, తహసీల్దార్ స్వామి, శ్రీదేవి, రమాదేవి, మహిళా అధ్యక్షురాలు మంజుల వెంకట్, మాణిక్యమ్మ, మంజుల కౌలాస్, ప్రవీణ, సురేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతలో దేశానికే తెలంగాణ ఆదర్శం

నవతెలంగాణ-జిన్నారం



మహిళలకు సాధికారత కల్పించడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 12వ రోజైన మంగళవారం జిన్నారం మండలం మాదారం గ్రామంలోని ప్రవేటు ఫంక్షన్ హాల్లో పటాన్చెరు నియోజకవర్గస్థాయి తెలంగాణ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులకు కోలాటం, బతుకమ్మలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించి మాట్లాడారు. మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నారన్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, పారిశ్రామిక రంగంలోనూ పూర్తిస్థాయిలో ప్రోత్సాహకాలు తెలంగాణ ప్రభుత్వం అందిస్తోందన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్య మహిళ అనే కార్యక్రమం ప్రారంభించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రతి జిల్లాలో సఖి, భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి లైంగిక, గృహ హింసకు గురైన బాధితులకు అండగా నిలుస్తూ వారికి సత్వర న్యాయం అందించే కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇలాంటి ఎన్నో పథకానలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రతినిత్యం ప్రతిక్షణం మహిళల సాధికారత కోసం తపన పడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని మహిళలు నిండు మనస్సుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కాగా చిట్కుల్ గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన నృత్య రూపకం అందరినీ అలరించింది. ప్రశంసనీయమైన ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులకు ఎమ్మెల్యే జిఎంఆర్ 10 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు దేవానందం, సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, దమ్మ గౌని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, జెడ్పీటీసీలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు రోజా బాల్ రెడ్డి, లలిత సోమిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఎంపీడీవో రాములు,తాసిల్దార్ దశరథ్‌సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుకు జీవితాన్ని మార్చే శక్తి ఉంది

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-జోగిపేట



చదువుకు జీవితాన్ని మార్చే శక్తి ఉందని, విద్యార్థులు చక్కగా చదువుకోవాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సూచించారు. అందోల్ మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎడ్యుకేట్ అండ్ ఎన్రిచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభాస్ భారతీయులు డాక్టర్ రమేష్, సువర్చల దంపతులు, వారి కుమారుడు ఫౌండేషన్ చైర్మన్ ప్రతీక్ షీలలు సుమారు 5000 మంది విద్యార్థులకు ఉచితంగా బ్యాగుల పంపిణీ చేయడానికి ముందుకు వచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని పీఆర్టీయూ అందోల్ మండల కమిటీ ఆర్గనైజ్ చేయగా.. స్థానిక శ్రీరామ గార్డెన్‌లో ఎమ్మెల్సీ రగోతం రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రాకముందు వచ్చిన తర్వాత విద్య వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయని, ఫలితాల్లో కూడా అగ్రహాన్నిగా నిలుస్తున్నదన్నారు. ప్రవాస భారతీయులు విద్యార్థులకు సహాయం చేయడానికి రావడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్ లేకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల పిఆర్టియు భవనానికి స్థలాన్ని కేటాయిస్తానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, రాష్ట్ర పిఆర్టియు అసోసియేట్ అధ్యక్షులు ఆకుల మానయ్య, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, మదన్ గోపాల్, ఎంఈఓ కృష్ణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరోత్తం, రాజమల్లు, పిఆర్‌టియు నాయకులు మహేష్ కుమార్ చారి, మౌలానా, మహేందర్, శ్రీనివాస్, ప్రసన్న చారి పాల్గొన్నారు.

హనుమాన్‌మందిర్ కమ్యూనిటి హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జోగిపేట

అందోల్-జోగిపేట పట్టణంలో వీరహనుమాన్ కమ్యూనిటీ హాల్ నూతన భవనాన్ని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రారంభించారు. మంగళవారం దేవాలయం పూజారి దత్తు, వీర హనుమాన్ సేవాసమితి అధ్యక్షులు మనిసాన్పల్లి మల్లికార్జున్ గుప్తా, సభ్యులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి.. రూ.10 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, వార్డు కౌన్సిలర్ సుమిత్ర సత్యం, మాజీ ఎంపీపీ రామ గౌడ్, సేవా సమితి సభ్యులు పురం లక్ష్మణ్, పులగం కృష్ణమూర్తి, గాజుల నవీన్, పుల్లం శ్రీనివాస్, మానయ్య, మహేష్ యాదవ్, బిర్లా శంకర్, రవి, రమేష్ అప్ప, రఘు, కిరణ్, శ్రీనివాస్, వినీత్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సార శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, లక్ష్మణ్, పులుగు గోపాల్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలనీ, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలిని సీఐటయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశాన్ని సుందరయ్య భవన్‌లోని సీఐటీయూ ఆఫీసులో మంగళవారం నిర్వహించి.. అనంతరం డిపిఓ సూపరిండెంట్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏండ్లు పూర్తయినా పంచాయతీ సిబ్బంది కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కా రం కాలేదన్నారు. వారికి కనీస వేతనం అందడం లేదన్నా రు. పోరాడి సాధించుకున్న రూ.8500 వేతనం కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఇటీవల ముఖ్య మంత్రి ప్రకటించిన వేయి కూడా అందించడం లేదని వెంట నే పెరిగిన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పిఆర్సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ.19వేలు చెల్లించాలన్నారు. ఆలోపు జీవో 60 ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ.15,600, కారోబర్, బిల్ కలెక్ట ర్లకు రూ.19,500 చెల్లించాలన్నారు. కారోబెల్, బిల్ కలెక్టర్ల కు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా ప్రమోషన్ కల్పించాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 22 తర్వాత రాష్ట్రంలో ఎప్పుడైనా సమ్మె తప్పదని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య, దశరథ్ నాయకులు చారి, వెంకటయ్య, చిత్తారి, మల్లేశం, బాలయ్య, సుదర్శన్, రాములు, అశోక్ పాల్గొన్నారు.

బీసీబంధు ఇవ్వాలి

నవతెలంగాణ-హత్నూర



దళితబంధు లాగానే బీసీబంధు కూడా ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు శ్రీశైలం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దౌల్తాబాద్‌లో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 15 కుల వృత్తి దారులకు లక్ష రూపాయలు రుణాల మంజూరీ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించిందన్నారు. జనాభా లెక్కల ప్రకారం 56శాతం ఉన్న బీసీలల్లో కొంతమంది కులవృత్తి దారులకే అవకాశం ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు. బీసీలుగా ఉన్న యాదవ్, ముదిరాజ్, గౌడ్స్, మున్నురు కాపు, బీసీ వర్గాలకు చెందిన వారు కాదా అని మండి పడ్డారు. అంతేకాకుండా వివిధ రకాల 130 బీసీ కులాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీ వర్గాలకు లక్ష రూపాయల రుణాలను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు బట్టు మారుతి రాజు, సభ్యులు లింగం, ఏం రాజు, సిహెచ్ మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

నవతెలంగాణ-జిన్నారం



కార్మికులకు కనీస వేతనాలు పెంచాలనే ప్రధానమైన డిమాండ్‌తో ఈనెల 12 నుంచి జూలై 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నాని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య అన్నారు. జిన్నారం మండల పరిధిలోని ఖాజీపల్లిలో మంగళవారం నిర్వహించిన సీఐటీయూ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారై రాజయ్య మాట్లాడారు. రాష్ట్రంలో వెంటనే కనీస వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. 15 ఏండ్ల నుండి కనీస వేతనాలు పెరగక పోవడంతో కార్మిక లోకం తీవ్ర ఆందోళనలో ఉన్నదన్నారు. రాష్ట్రంలో అన్ని జీఓల కాలపరిమితి ముగిసిందన్నారు. ధరలు ఆకాశాన్ని అంటేలా పెరుగు తున్నప్పుడు కార్మికుల వేతనాలు ఎందుకు పెరగడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అన్ని రకాల జీఓ లను సవరించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న ఈ ఆందోళనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు భాస్కర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, చంద్రశేఖర్, ప్రభాకర్, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్, కృష్ణ పాల్గొన్నారు.


సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ అధ్యక్షతన మంగళవారం జరిగిన మునిపల్లి మండల సర్వసభ సమావేశం సాదా సీదాగా సాగింది. ముందుగా వ్యవసాయ అధికారి శివ కుమార్ మాట్లాడుతూ.. ఈ యాసంగిలో 2656 ఎకరాల్లో నమోదు చేయడం జరిగిందన్నారు. రైతు బంధు పథకం కింద యాసంగిలో 2022గాను 14534 రైతులకు 176,8,59,016 మంజూ రు అయిందన్నారు. 2022గాను మృతిచెందిన 51 మంది రైతులకు రైతుబీమా క్లైమ్ అయిందన్నారు. ఇంకా ఎవరైనా రైతుబంధుకి దరఖాస్తు చేసుకోని వారుంటే.. వెంటనే దర ఖాస్తు చేసుకోవాలన్నారు. మండల విద్యాధికారి దశరథ్ మాట్లాడుతూ.. మండలంలో 2023 సంవత్సరానికి గాను పదో తరగతిలో 98 శాతం ఉత్తీర్ణత వచ్చిందన్నారు. 11 పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత నమోదు అయిందన్నారు. పాఠ్యపుస్తకాలు వచ్చాయని.. ఇంకా కొన్ని రావాలన్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ సబిత మాట్లాడుతూ.. గత సర్వ సభ్య జరిగిన ఇప్పటివరకు ఆరోగ్య కేంద్రంలో టీటీ 221, ఏఎన్‌సీ 221, డెలివరీ కేసులు 336 - 7542, కుటుంబ నియంత్రణ 31, ఆయుష్ ఓపీ 1418, కెసిఆర్ కిట్లు 27 అందించడం జరిగిందన్నారు. ఆరోగ్య సంరక్షణ కేంద్రాల కింద మునిపల్లి, భూసారెడ్డిపల్లి, మల్లికార్జునపల్లి, బుదేరా, కంకోల్, అంతరం, లొనికలన్, మక్త క్యాసారం ఇలా 8 పల్లె దవఖానాలు ఏర్పాటు చేశామన్నారు. ఆర్‌ఐ రవీందర్ మండలంలో పౌరసరఫర దుకాణాలు 32 ఉన్నాయని.. ఆహార భద్రత కార్డులు గల కుటుంబాలు 10746, అంత్యోదయ కార్డులు ఉన్నవారు 755 మొత్తంగా 11501 మందికి ఆహార భద్రత కార్డులు ఉన్నాయన్నారు. అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ భాగయ్య మాట్లాడుతూ.. మండలంలో 34మహిళా సమైక్య సంఘాలుండగా.. మొత్తం స్వయం సహకార సంఘాలు 786 ఉన్నాయని.. ఆయా సంఘాల్లో 8105 మంది సభ్యులున్నారన్నారు. 51 సంఘాలకు గాను రూ.483.3 కోట్లు మంజూరయ్యాయని. శ్రీనిధి రుణాలు గత మూడు నెలల్లో 79 సంఘాలకు గాను 74.5 కోట్లు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మీనాక్షి, మండల అభివృద్ధి అధికారి హరి నందన్‌రావు, వైస్ ఎంపీపీ కమ్రుద్దీన్, ఆయా గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
మెదక్
బుధవారం 14 జూన్ 2023



విత్తన దుకాణాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



నవతెలంగాణ - నార్సింగి

నార్సింగి మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి మండల కేంద్రం లో గల విత్తన దుకాణాలను పరిశీలించారు. రైతులు వానాకాలం పంటలకు సన్నద్ధం అవుతున్న సందర్భంగా రైతులకు పంటలకు కావలసిన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. దుకాణానికి వచ్చినటువంటి విత్తనాల నమోదు స్టాకు రిజిస్టర్ ను ఆయన పరిశీలించారు. రైతులకు విత్తనాలను అధిక ధరలకు అమ్మకూడదని, ఒక వేళ విత్తన బస్తాలు అధిక ధరలకు అమ్మినట్టు ఫిర్యాదు అందితే అమ్మిన వారి పై శాఖా పరమైన మరియు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని డీలర్లకు ఆయన తెలిపారు. రైతులకు విత్తన బస్తాల తో పాటు, రైతు సంతకం తో కూడిన బిల్లును తప్పకుండా ఇవ్వాలని ఈ సందర్భంగా యాదగిరి సూచించారు.


వాగును కూడా వదలని రియల్టర్

అధికారుల ఆదేశాలతో సేఫ్



నవతెలంగాణ-వెల్దుర్తి : మాసాయిపేట మండలం హకీంపేట గ్రామపంచాయతీ శివారులో గంగమ్మ గుడి వద్ద రామంతపూర్ వెళ్లే వాగును ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి కబ్జా చేసి బండరాళ్లు వేసి కంచవేసి చదును చేశాడు ఈ విషయం తెలుసుకున్న ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఈఈ రాజేందర్ రావు ఏఈ కవిత మాసాయిపేట ఆర్ఐ ధన్సింగ్ సర్వేర్ నరసింహులు మంగళవారం సందర్శించి పరిశీలించారు. రామంతపూర్‌కు వెళ్లే వాగు జోన్ ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి సంపత్ కబ్జా చేసి బండ రాళ్లు వేసి మట్టి పోసి చదును చేసి కంచవేసి కబ్జా చేసుకున్నాడని గ్రామస్తులు చేసిన ఫిర్యాదులు మేరకు మోకాపైకి వెళ్లి రియల్ ఎస్టేట్ వ్యాపారి సంపత్ వెంటనే పిలిపించి బండరాళ్లను మట్టిని తొలగించి, ఎంత మేరకు కబ్జాకు గురైందో అంత మేర బండ రాళ్లు మట్టిని తొలగించాలని నోటీసులు జారీ చేశామన్నారు వెంటనే స్పందించిన సంపత్ రావు జెసిబితో బండ రాళ్లు మట్టిని తొలగింపు పనులను ప్రారంభించారు. ప్రభుత్వ భూములను చెరువు శిఖం వాగులను ఎవరైనా కబ్జా చేసినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మీసేవ కేంద్రం వద్ద ప్రజలకు అవస్థలు



నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మభ్య పెట్టడం కోసం బీసీలలో అన్ని కులాలకు బీసీ రుణాలు వర్తింపజేయకుండా అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయానికి ప్రజలు మీసేవ సెంటర్ల వద్ద ఆదాయ ధృవపత్రాల కోసం గత మూడు నాలుగు రోజుల నుంచి పడిగాపులు కాస్తున్నారు. దీనికి ముందస్తు చర్యలుగా అదనపు సేవ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలు ఇబ్బందుల పాలు కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. బీసీలకు ఆర్థిక సహాయం కోసం తీసుకునే దరఖాస్తుల గడువు పెంచాలని, బీసీలలో అన్ని కులాలకు ఈ పథకం వర్తింపచేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహంకాళి నరేష్, మండల కార్యదర్శి రెడ్డి నరేష్ , నాగరాజు, యాదగిరి ,నవీన్, మైపాల్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట చేసి రెండు సంవత్సరాల సందర్భంగా రెండో వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు వెంకటేశ్వర శర్మ మంత్రోత్సవాల మధ్య స్థానిక సర్పంచ్ ఆముద భాగ్యలక్ష్మి ఆంజనేయులు ప్రత్యేక పూజలో కూర్చొని ఆంజనేయ స్వామి స్తోత్రం ఆలపించారు. ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు విగ్నేశ్వర పూజ షష్టి వాహనం అఖండ దీపాస్థాపన అనంతరం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ అభిషేకం సర్పంచి భాగ్యలక్ష్మి వారి కుటుంబ సభ్యుల చేత జ్యోతి ప్రజ్వలన చేయించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు చేశారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మాజీ సర్పంచ్ గోపాలరావు పంతులు మాజీ ఎంపీటీసీ జగ్గ అశోక్ గౌడ్ గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

జిల్లా అధికారిక ప్రతినిధిగా నియమితులైన శ్రీనివాస్‌కు సన్మానం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండలం బచ్చు రాజు పల్లి గ్రామనివాసి చిమ్మనమైన శ్రీనివాస్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితు లైన శ్రీనివాసును మంగళవారం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందుజనార్ధన్ రెడ్డిఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు బనప్ప గారి సుధాకర్ రెడ్డి, నల్లాల విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

బి.తిమ్మాయిపల్లిలో దుర్గామాత విగ్రహ పున: ప్రతిష్ఠ మహొత్సవం



నవతెలంగాణ-హవేలిఘనపూర్

హవేలీఘనపూర్ మండలం లోని తిమ్మాయిపల్లి గ్రామంలో శ్రీ దుర్గా మాత విగ్రహం పున ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద బ్రాహ్మణులచే మంగళవారం ఘనంగా ప్రారంభించారు. మండలంలోని బి.తిమ్మాయిపల్లి గ్రామంలో రోజువారి కార్యక్రమంలో భాగంగా దేవత పూజ, మూల దేవత ఆహ్వానం, మంత్రపుష్పములు నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలతో మహొత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, ఇంచార్జ్ సర్పంచ్ అశోక్, నాయకులు బీఆర్ఎస్ మండల నాయకులు బోయిని రాజు, చుక్కయ్య, నారా గౌడ్ ,సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


అన్నదమ్ముల మధ్య గొడవ.. నివాస పూరి గుడిసెకు నిప్పు



నవతెలంగాణ-వెల్దుర్తి

అన్నదమ్ముల మధ్య గొడవ తారస్థాయికి చేరి మరో సోదరుని నివాస పూరి గుడిసెకు నిప్పు పెట్టిన సంఘటన మండల పరిధిలో మానేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు ఎస్సై మధుసూదన్ గౌడ్ మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం మానేపల్లి గ్రామంలో అన్నదమ్ముల మధ్య జరిగిన వ్యక్తిగత కక్షల గొడవల వలన మరో సోదరుని గుడిసెకు ఇద్దరు సోదరులు కలిసి నిప్పు పెట్టి పూర్తిగా దగ్ధం చేశారు ఈ సంఘటన సోమవారం రాత్రి 11 గంటలకు జరిగినట్లు తెలి పారు మంగలి బిక్షపతి మంగలి కిషన్ మంగళి యాదగిరి ముగ్గురు సోదరులు. కిషన్ యాదగిరి బిక్షపతితో గొడవపడి బిక్షపతి నివాస పూరి గుడిసెకు నిప్పు పెట్టారు మంటలు అంటుకోగా అప్రమత్తమైన బిక్షపతి వృద్ధురాలైన తల్లి కమలమ్మ బిక్షపతి కుటుంబ సభ్యులు త్రుటిలో తప్పించుకున్నారన్నారు మంగళవారం బిక్షపతి వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై మధుసూదన్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మంటల్లో నిత్యవసర వస్తువులు, బట్టలు, బియ్యము ఇతరత్రా సామాగ్రి కాలిపోయినట్లు తెలిపారు

వికలాంగుల పెన్షన్ పెంచినందుకు కృతజ్ఞతలు



మైలారం బాబు

నవతెలంగాణ - నార్సింగి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వికలాంగుల పెన్షన్ పెంపు పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నార్సింగి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు పెన్షన్ పెంపు పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రజల క్షేమం కోరే ప్రభుత్వమని అన్ని వర్గాల వారి మేలు కోరే ప్రభుత్వమని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ ఇచ్చి వేరొకరి పై భారం కాకుండా సొంత కాళ్లపై నిలబడేలా చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల కాలంలో నెలకు 500 పించను ఇచ్చే వారని అది కూడా అయిదారు నెలలకు ఒకసారి ఇచ్చి గొప్పలు చెప్పుకునే వారని, కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి నెలా ఠంచనుగా పెన్షన్ ఇవ్వడమే కాక వికలాంగులకు ఇచ్చే 3016 రూపాయల స్థానంలో వెయ్యి రూపాయలు పెంచి 4016 చేశారన్నారు. ఈ పెన్షన్ తో దివ్యాంగులు గౌరవముగా బ్రతకటానికి కెసిఆర్ దోహద పడుతున్నారన్నారు. పెన్షన్ పెంపు పై తాను వ్యక్తిగతం గాను, బీ.అర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుని గాను కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కెసిఆర్ సంక్షేమ పథకాలు ఏదో ఒక విధంగా ప్రతి ఇంటికి చేరుతున్నాయనీ, సంక్షేమ పథకాలు కొనసాగా లన్నా, కొత్త పథకాలు తేవాలన్నా ప్రజలు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి ఆదరిస్తున్న విధంగానే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలను కోరారు.

వసతి గృహాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శంకర్

నవతెలంగాణ మెదక్ టౌన్

జిల్లాలోని వెనుకబడిన తరగతుల వసతి గృహాలలో ప్రవేశాల కొరకు ఆన్లైన్ ద్వారా ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు (19) పాఠశాల స్థాయి వసతి గృహాలు వున్నాయని, ఇంటర్, డిగ్రీ ఆపై స్థాయి విద్యార్థిని విద్యార్థులకు (04) కళాశాల స్థాయి వసతి గృహాలు వున్నాయని తెలిపారు. ఇందులో ప్రవేశానికై ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు వెంట కుల, ఆధాయ, నివాస ధృవపత్రాలతో పాటు బోనఫైడ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డ్ జతపరచి ఈ నెల 30 లోగా కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయానికి చేరునట్లు పంపాలని తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి
- ఎమ్మెల్యే మదన్ రెడ్డి
- కలెక్టర్ రాజర్షి షా

నవ తెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసిందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి, లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మహిళలు అంటే అపారమైన ప్రేమ అని అందువల్లే మహిళలు ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాతా శిశు మరణాలు తగ్గాయి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి

గతంలో మాతా శిశు మరణాలు అధికంగా ఉండేవని బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలావరకు తగ్గాయని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి అన్నారు. గతంలో మహిళలకు స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు 33 శాతం రిజర్వేషన్ ఉండగా ముఖ్యమంత్రి కేసీఆర్ రిజర్వేషన్‌ను 50 శాతానికి పెంచడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ బాలింతలకు పౌష్టికారం అందించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ఎన్నో చట్టాలు తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

దశాబ్ది ఉత్సవాలను పండగలా నిర్వహించాలి

కలెక్టర్ రాజర్షి షా

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రతి ఒక్కరూ పండగల జరుపుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని గుర్తు చేశారు మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పావలా వడ్డీకే రుణాలను అందించడం జరుగుతుందన్నారు. నీతి అయోగ్‌లో తెలంగాణ దేశంలో నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. గర్భిణీ బాలింతలకు చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడి టీచర్ల ఆయాల పాత్ర ఎంతో కీలకమైందని గుర్తు చేశారు. ఉద్యోగరీత్యా ప్రజలకు మంచి సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సర్టిఫికెట్లు మెమొంటోలు అందజేశారు. అనంతరం గిరిజన అంగన్వాడి టీచర్లు గిరిజన వేశాధారణతో నృత్యాలు చేస్తూ అందరిని అలరింపజేశారు. అదేవిధంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ హేమలత శేఖర్ గౌడ, జెడీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ ,ఎంపీపీలు కల్లూరి హరికృష్ణ, జ్యోతి సురేష్ నాయక్, సిడిపిఓ హేమా భార్గవి పిఎసిఎస్ చైర్మన్లు రాజు యాదవ్, వెంకట్ రామ్ రెడ్డి మహిళ ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి





నవతెలంగాణ-మెదక్ టౌన్

గర్భస్థ శిశువు నుంచి చనిపోయే వరకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ చదువుతో పాటు, ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రావతరణ దశబ్ధి ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక సాయి బాలాజీ గార్డెన్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణా మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. అంతకుముందు అతిధులను బతుకమ్మ, బోనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించగా, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీ మెదక్ నియోజకవర్గ ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుక్కెడు మంచినీళ్ల కోసం మహిళలు బిందెలు పట్టుకొని కిలో మీటర్ల దూరం వెళ్లేవారని, నేడు ఇంటింటికీ కుళాయి నీళ్లందిస్తూ మహిళల ఆత్మ గౌరవాన్ని ముఖ్యమంత్రి నిలబెట్టారన్నారు. ఒంటరి మహిళా, వితంతువులు, బీడీకార్మికులకు ఆసరా పింఛన్లు అందిస్తుండడంతో పాటు భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించేందుకు బుధవారం నుంచి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌లు అందించనున్నామన్నారు. అదేవిధంగా బాలింతలు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పాలు, గ్రుడ్లు, బాలామృతం అందిస్తున్నామని, ప్రభుత్వాసుపత్రులలో కాన్పులు చేసుకున్న వారికి నగదుతో పాటు కేసీఆర్ కిట్ అందిస్తున్నామనిన్నారు. గురుకుల పాఠశాలల ద్వారా అందిస్తున్న విద్యతో బాలికలు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారన్నారు. పేదింటి ఆడపిల్లకు మేనమామలా పెళ్ళికి రూ.1,00,116 ఇస్తూ సామాజిక భద్రత కల్పిస్తుండడం ద్వారా బాల్య వివాహాలు నివారించగలిగామన్నారు. పోలీసు శాఖలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని, మహిళల పేర రెండు పడకల ఇల్లు, ఇళ్ల పట్టాలు అందిస్తుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలను టీచర్లుగా గుర్తిస్తూ గౌరవ వేతనం పెంచిందని, అంగన్వాడీ హెల్పర్లకు కూడా రెమ్యునరేషన్ పెంచిందన్నారు. క్షేత స్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్న పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ, ఆశ వర్కర్ల పట్ల ముఖ్యమంత్రికి సానుభూతి ఉన్నదని, తప్పక వారికి న్యాయం చేస్తారన్నారు. ఆడపిల్లకు రక్షణ కవచంగా షీ టీమ్స్ ఏర్పాటు చేశారని, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించుటకు వి-హబ్ ఏర్పాటు చేశారన్నారు. గతంలో కంటే ఇప్పుడు స్వయం సహాయ మహిళా సంఘాలకు 5 రేట్లు అధికంగా బ్యాంకు లింక్ రుణాలు అందిస్తూ వారు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఊతం ఇస్తున్నారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అనేక అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మహిళలు కూడా చురుకుగా పాల్గొని బతుకమ్మ, బోనాలు, రోడ్లుపై వంటా వార్పు ద్వారా తమ నిరసన వ్యక్తం చేస్తూ, ధర్నాలతో పాలొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ సంసారం సాఫీగా నడవాలంటే భార్య, భర్తలు బండికి రెండు చక్రాల లాంటివారని, ఇరువురు పరస్పర సహకారంతో పయనించాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడూతూ సమాజంలో మహిళలు ధైర్యంతో ముందుకుసాగితే అన్నింటా విజయాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ లావణ్యా రెడ్డి, ఎంపీపీ యమున రెడ్డి, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, డీఎస్ డిఓ విజయలక్ష్మి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిర, మత్స్య శాఖ ఎడి రజిని, డిసిఓ కరుణ, అదనపు పిడి భీమయ్య, మైనారిటీ అధికారి జెంలా నాయక్, బి.సి. అభివృద్ధి అధికారి శంకర్, రామాయంపేట మునిసిపల్ కమీషనర్ ఉమాదేవి, మహిళా కౌన్సిలర్లు, కౌన్సిలర్లు, సిడిపిఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలి



నవతెలంగాణ-నార్సింగి

ప్రభుత్వ పాఠశాల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలని తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తపస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో "మన ఊరు మన బడి" కార్యక్రమం ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్న ప్రభుత్వం పాఠశాలలో ఒక వర్కర్‌నుగానీ స్వీపర్‌నుగాని నియమించక పోవడం శోచనీయమన్నారు. కరోనాకు ముందు స్కావెంజర్ అనే పేరుతో అనేక పాఠశాలల్లో వర్కర్‌లను నియమించారని, కరోనా సమయంలో తొలగించి నేటివరకు తిరిగి నియమించలేదన్నారు. దీని వలన పాఠశాల నిర్వహణ ప్రధానోపాధ్యాయులకు భారంగా మారిందన్నారు. పిల్లలతో పాఠశాలను, తరగతి గదులను శుభ్రం చేయించకూడదని, ఉపాధ్యాయులూ చేయకూడదని, చేస్తే ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వారు వాపోయారు. ఇటీవల గ్రామ పంచాయతీలకు ఈ పనిని అప్పగించారని, పంచాయితీ కార్మికులకు ఎన్నో సార్లు పిలిస్తే కానీ వాళ్ళు రావడం లేదన్నారు. వచ్చినా నెలలో రెండు మూడు సార్లు మించి రారని, వచ్చినా మురుగు దొడ్లు శుభ్రం చేయడం లేదని, అలాంటప్పుడు ఉపాధ్యాయులు ఏం చేయాలని ప్రశ్నించారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నైనా ప్రభుత్వం ఈ విషయంపై ఆలోచించాలన్నారు. పాఠశాలలో స్కావెంజర్లు లేని కారణంగా ప్రభుత్వ పాఠశాలన్నా, ప్రభుత్వ ఉపాధ్యాయులన్నా ప్రజలలో చులకన భావన ఏర్పడుతుందని వాపోయారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ఒక్కోక్క పాఠశాలకు లక్షల కొద్దీ ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, అట్టహాసంగా బడి బాట నిర్వహిస్తూ కూడా ఒక్క కార్మికున్ని నియమించకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్కావెంజర్లను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో తపస్ నార్సింగి మండల అధ్యక్షుడు జెట్టి మల్లేశం, ప్రధాన కార్యదర్శి భాస్కర్, శ్రీధర్, జయంతి, యాదగిరి, రాజు, మధురవాణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించొద్దు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించొద్దని మధ్యాహ్న భోజన పథకం నిర్వీర్యానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ కేంద్రీకృత వంటశాలల పేరుతో మధ్యాహ్న భోజనాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించేందుకు ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా పలు స్వచ్ఛంద సంస్థలకు అప్పగించిన వంట నిర్వహణ సక్రమంగా లేదని కాగ్ నివేదిక చెప్పిందన్నారు. అయినప్పటికీ ఈ నివేదికను పక్కన పెట్టిందని తెలిపారు. మధ్యాహ్నం భోజనం పథకంపైన ఆధారపడ్డ సుమారు 88 మంది మధ్యాహ్న భోజన కార్మికులు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించకుండా ప్రభుత్వమే వారికి ప్రభుత్వం ప్రకటించిన రూ.3000 లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి ప్రమీల రాజమణి ఎల్లమ్మ లక్ష్మి కల్పన నాగలక్ష్మి అనిత తదితరులు పాల్గొన్నారు.

మాకూ పింఛన్ ఇప్పించండి సారూ...



నవతెలంగాణ-నర్సాపూర్

రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబం మాది, నాభర్త గత ఐదు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించినగాని ఇంతవరకు నాకు ప్రభుత్వం నుంచి వితంతు పింఛన్ మంజూరు కాలేదు సార్.. మీరైనా కనికరించి పింఛన్ మంజూరు చేయించండి సార్ అని జిల్లా కలెక్టర్ రాజర్షి షాను బాధిత మహిళా వేడుకున్న సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం శబాష్ పల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఖాజా మోహినోద్దీన్‌కు గతంలో కాలువిరగగ అతనికి దివ్యంగుల కోటకింద నెలకు 3 వేల రూపాయలు ప్రభుత్వం నుంచి పెన్షన్ వచ్చేదని, అనారోగ్యం కారణంతో మోహినొద్దీన్ గత 5 సంవత్సరాల క్రితం మరణించాడని, అప్పటి నుంచి ఎన్నిసార్లు పింఛన్ గురించి దరఖాస్తు చేసుకున్నాగాని తనకు ఇంతవరకు ప్రభుత్వం నుంచి వితంతు పెన్షన్ మంజూరు కాలేదని షేక్ తాహేరా బేగం జిల్లా కలెక్టర్‌కు మొరపెట్టుకొన్నది. ఆమెకు పెన్షన్ ఎందుకు మంజూరు కావడం లేదని అక్కడే ఉన్న ఎంపీడీఓ నవీన్ కుమార్‌ను కలెక్టర్ రాజర్షి షా ప్రశ్నించగా తాహేరా బేగం పెన్షన్ కొరకు బీడీ కార్మికుల కోటాలో దరఖాస్తు చేసుకోవడం వల్ల ఆమె ఆధార్ కార్డును పెన్షన్ కొరకు ఆన్‌లైన్లో నమోదు చేస్తే బీడీ కార్మికురాలిగా చూపిస్తుందని సమాధానం ఇవ్వగా, ఇందుకు సంబంధించిన ఫైల్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపిస్తే పరిశీలించి, వితంతు పెన్షన్ మంజూరు చేయిస్తానని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.

ఎట్టకేలకు వరిగుంతం రోడ్డు పనులకు మోక్షం

- ఎమ్మెల్యే కృషితో ప్రారంభమైన రోడ్డు నిర్మాణ పనులు
- కృతజ్ఞతలు తెలిపిన జెడ్పీటీసీ మేఘాల సంతోష్



నవతెలంగాణ-కొల్చారం

ఎన్నో ఏళ్లుగా మండల కేంద్రానికి వెళ్లే వరిగుంతం రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే మదన్ రెడ్డి కృషితో మంగళవారం ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు మేఘాల సంతోష్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రానికి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని చాలా సందర్భాల్లో స్థానిక జెడ్పిటిసి సభ్యురాలు మేఘమాల సంతోష్ నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. మెదక్ - జోగిపేట ప్రధాన రహదారి నుంచి వరిగుంతం మీదుగా కొల్చారం వెళ్లే సుమారు మూడు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు గుంతల మయమై కంకర తేలి ఎన్నో ఏళ్లుగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రత్యేక కృషితో ప్రస్తుతం బీటీ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా ప్రారంభం కావడంతో మండల కేంద్రానికి వెళ్లి వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జెడ్పీటీసీ స్వగ్రామమైన వరిగుంతం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైన నేపథ్యంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డికి మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సంగాయిపేట దళిత కాలనీలో పారిశుద్ధ్య లోపం

- రోజుల తరబడి పేరుకుపోయిన మురికి కాలువలు
- అగ్రవర్ణ ప్రజాప్రతినిధి దళితులపైనే చిన్న చూపు
- పట్టించుకోవడం లేదంటూ కాలనీ వాసుల ఆరోపణ



నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని సంగాయపేట దళిత కాలనీలో గత కొన్ని రోజులుగా పారిశుధ్య లోపం ఉందని కాలనీవాసులు మంగళవారం ఆరోపించారు. బీసీ కాలనీలో జరిగిన అభివృద్ధి ఎస్సీ కాలనీలో ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. దళితులు అంటే అంత చులకనగా కనిపిస్తున్నామా అని ప్రశ్నించారు. అగ్రవర్ణ కుటుంబానికి చెందినవారు పెత్తనం చెలాయించడం తమకు శాపంగా మారిందని ఆరోపించారు. బడీడు, బడికి వెళ్ళే పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది నామమాత్రంగా పనులు చేపట్టి చేతులు దులిపేసుకున్నారని ఆరోపించారు. మురికి కాలువల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోయిందని విమర్శించారు. అలాగే కాలనీలోని వీధుల్లో పిచ్చిమొక్కలు గుంపులుగా లేచాయని వాటిని తొలగించే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్తున్నా దాని అమలు ఎక్కడా కన్పించడం లేదన్నారు. పారిశుధ్య చర్యలు లేక గ్రామాలు కంపుకొడుతున్నాయని తెలిపారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ నినాదాలకే పరిమితమైందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ప్రతి ఏటా సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నా అధికారులకు మాత్రం పట్టడం లేదన్నారు. అలాగే గ్రామంలో పారిశుధ్య చర్యలు, రక్షిత మంచినీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో రోగాల బారిన పడతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నష్టం జరిగాక మొక్కుబడిగా పనులు చేస్తున్నారే తప్ప శాశ్వత చర్యలు లేవని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు.

మండల మైనారిటీ అధ్యక్షుని కుమారుని రిసెప్షన్‌లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-నార్సింగి : నార్సింగి మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు ఎండీ రఫీఖ్ పెద్ద కుమారుడు ఎండి రషీద్ వివాహ రిసెప్షన్ సోమవారం హైదరాబాద్ బేగంపేట్ లోని సెంచరీ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వధూ వరుల ను ఆశీర్వదించారు. విందు కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి తో పాటు మెదక్ జిల్లా డీసీసీ నాయకులు ఈరప్ప యాదగిరి యాదవ్, విజయ్ పాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, నర్సంపల్లి గ్రామ అధ్యక్షుడు ఎండీ అన్వర్, ఎస్టీ సెల్ నాయకుడు శంకర్ నాయక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-నిజాంపేట : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన పాస్టర్ క్రాంతి రాజ్, వోజ్జా రాజయ్య ఇద్దరు ఇటీవల వేరువేరుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురయ్యారు. కాగా విషయం తెలుసుకున్న జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ మంగళవారం ఇరువురు కుటుంబాలను పరామర్శించి, వారి ఆరోగ్య యోగ క్షేమాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు. అలాగే ఇటీవల అనారోగ్యంతో మరణించిన బండారి పుష్పవ్వ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల మాజీ అధ్యక్షులు జాల పోచయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గర్గుల శ్రీనివాస్, జీపి స్వామి, రాజి రెడ్డి, సూరరాములు, లక్ష్మణ్ సౌడ, స్వామి, పాల్గొన్నారు.

వీర శైవ లింగాయత్‌లకు కూడా లక్ష రూపాయలు ఇవ్వాలి

నవతెలంగాణ-రేగోడు

వీరశైవ లింగాయత్‌లకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని వీరశైవ లింగాయత్ ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బిజిలిపురం చిన్న వీరప్ప అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ కులస్తులలో కూడా చాలామంది నిరుపేదలు ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు అందించే లక్ష రూపాయల సాయం వీరశైవ లింగాయత్ కులస్తులకు కూడా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ మండల కమిటీ సభ్యులు దుద్యాల హనుమంతు ఉన్నారు.

బీసీ కులవృత్తుల ఆర్థిక సహాయం కోసం గడువు పొడిగించాలి



బీసీ ఏ పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచమల్ల యల్లేష్

నవతెలంగాణ-జగదేవపూర్

బీసీలలోని కులాల్లో కుల, చేతి వృత్తి కులాలను ప్రోత్సహించేందుకు ఆర్థిక సహాయం అందించేందుకు ఇచ్చిన గడువు తేదిని పొడిగించాలని బీసీ ఏ పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచమల్ల యల్లేష్ డిమాండ్ చేశారు. కొత్త కుల ధ్రువీకరణ పత్రాలు త్వరగా అందడం లేదని అవి లేకపోవడంతో ఆన్లైన్‌లో దరఖాస్తు చేయలేకపోతున్నారన్నారు. కావున ప్రభుత్వం సహృదయంతో అర్థం చేసుకుని గడువు తేదీని పొడిగించాలని కోరారు. వృత్తి కులాలవారికి ఎక్కువ శాతం మందికి కుల, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు లేవని దీని వల్ల వారు నష్టపోయే ప్రమాదముందని తెలిపారు. బీసీలందరికి న్యాయం జరిగేలా చూడాలన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నేతలను పరామర్శించిన సంతోష్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు షరీఫ్, పార్టీ సీనియర్ నాయకులు కన్న యాదవ్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఐవిఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఆపద సంపద ఉంటే సమాచారం ఇవ్వాలని తన వంతు సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. పార్టీకి కార్యకర్తలు వెన్నుముక లాంటి వారిని వారందరినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్య వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 9 సంవత్సరాలు గజ్వేల్ నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందిందో ప్రజలకు తెలుసునన్నారు. కార్యకర్తలు, ప్రజల సహకారంతోనే అభివృద్ధి ముందుకు వెళ్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్, సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహకారంతో బూరుగుపల్లి అభివృద్ధి

నవతెలంగాణ -గజ్వేల్



సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు సహకారంతో మండలంలోని బూరుగుపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బూరుగుపల్లి గ్రామంలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలతో పాటు సిసి రోడ్లు మురికి కాలువలు ఇతర అభివృద్ధి పనులు కమ్యూనిటీ హాలు నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి శాసనసభ కు ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంత అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంతో పాటు తన గ్రామమైన బురుగుపల్లిపై మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టి పెట్టడం వల్లే అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలతో సమానంగా బూరుగుపల్లి గ్రామం అభివృద్ధిలో శరవేగంగా ముందుకు వెళుతుందన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా బురుగుపల్లి గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి తాను అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి సూచనలు సలహాలు పాటిస్తూ ముందుకు వెళుతున్నట్లు ఆయన చెప్పారు. రానున్న కాలంలో బూరుగుపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి తీరుతామన్నారు. ప్రజల సహకారం మరువలేనిదన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

మరో రెండు రోజుల పాటు కొనసాగింపు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. మంగళవారం జనాగం జిల్లా కార్మిక శాఖాధికారి ర్యాకం కుమార్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ సర్పంచ్ సీత లక్ష్మితో కలిసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. బుధ, గురువారం వరకు ఉచిత వైద్య శిబిరాన్ని కొనసాగిస్తారని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డీఎల్ఓ కుమార్ సూచించారు. ఉప సర్పంచ్ తిరుపతి, వార్డ్ సభ్యులు, పీఏసీఎస్ డైరెక్టర్ సీత భూమయ్య సీఎస్సీ వైద్య సిబ్బంది హజరయ్యారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం సర్పంచ్ బోయినిపల్లి నర్సింగరావు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ విద్యాసంవత్సరం నుంచి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో పాఠ్యాంశ భోధన హెూదాను కల్పించుకున్నామని ఉత్తమ పలితాలు సాదించేలా ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సర్పంచ్ నర్సింగరావు విద్యార్థులకు సూచించారు. ఎంపీటీసీ నల్లగొండ లక్ష్మి, వార్డ్ సభ్యులు, పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని దెబ్బతీసెలా ఫ్లేక్సీలు ఏర్పాటు చేయడం సిగ్గుచేటు

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్





నవతెలంగాణ-సిద్దిపేట

పర్యావరణాన్ని దెబ్బతీసేలా సిద్దిపేట పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, దీనిపై మున్సిపల్ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ఏం సమాధానం చెప్తారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే మున్సిపల్ అధికారులు తొలగించారన్నారు. ఇప్పుడు మున్సిపల్ కమిషనర్ సంపత్ కు సిద్దిపేటలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేటీఆర్ మంత్రి ఏం ఘనకార్యం సాధించారాని సిద్దిపేటకు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ పరీక్ష పత్రాలను లీకులు చేసి విద్యార్థుల జీవితాలు ఆగం చేసేలా కేటీఆర్, ఈ ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని, ఉద్యోగాల ప్రకటనతో యువతను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. సిద్దిపేటలో ఐటీ హబ్ ప్రారంభోత్సవానికి వస్తున్న మంత్రి కేటీఆర్‌ను ఏలాగైనా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అంతా కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు మజర్ మాలిక్, పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, యువజన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్, మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఫయాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గత తొమ్మిది సంవత్సరాలుగా పెద్దపీట వేస్తున్నారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక మహతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరట అమలు చేస్తున్నారని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం వికలాంగులకు రూ 3016 నుంచి వచ్చే నెల 4016లకు పెంచడం గొప్ప విషయమన్నారు. ఈ పథకంలో మహిళా వికలాంగులకు కొంత ఊరట కలిగిందన్నారు. వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే స్థాయికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెన్షన్ కొంత సహాయపడుతుందన్నారు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కెసిఆర్ కిట్టు, కెసిఆర్ న్యూట్రిషన్, పెన్షన్ ఇతర అన్ని సంక్షేమ పథకాలు మహిళలు పేరట అమలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా మహిళలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం స్పెషల్ అధికారి ముత్యం రెడ్డి, గజ్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి విజేందర్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీపీ దాసరి అమరావతి శ్యాం మనోహర్, కౌన్సిల్ సభ్యులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి విప్లమాత్మకమైన పథకాలు

- మహిళా సంఘాలకు ఏడు కోట్ల చెక్కుల అందజేత
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మహిళా సంక్షేమం కోసం దేశంలోనే ఏ రాష్ట్రం ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి విప్లవాత్మక పథకాలను తీసుకువచ్చిందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని టీచర్స్ ట్రైనింగ్ భవన్‌లో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో సగ భాగమైన మహిళల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తుందన్నారు. కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, అమ్మఒడి వాహనాలు, ఆరోగ్య లక్ష్మి, షి టీమ్స్, భరోసా, సఖి కేంద్రాలు, పారిశ్రామికులుగా ఎదగడానికి వీ-హబ్ తదితర కార్యక్రమాలతో మహిళల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తూ, మహిళలను అభివృద్ధి పథంలో నడుపుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. మహిళల కోసం రిజర్వేషన్‌లు పెంచి మహిళా సాధికారికత కోసం కృషి చేశారని అన్నారు. అంగన్ వాడి టీచర్లకు, ఆయాలకు 300% జీతాలను పెంచిన ప్రభుత్వం దేశంలో కేవలం తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ మండల మహిళల సమైక్యలకు బ్యాంకు లింకేజీ రూ. 7 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. బ్యాంకు లింకేజీ ద్వారా ఆర్థిక సహాయం, వడ్డీ లేని రుణలతో కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ బాబు, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, మలోతు లక్ష్మీ బిల్లు నాయక్, జడ్పిటిసి భూక్య మంగ, ఏపిఎం శ్రీనివాస్, సిడిపిఓ జయ కౌన్సిలర్లు, మహిళాలు పాల్గొన్నారు.

టాపర్స్‌లను గుర్తించి సన్మానించిన రిలయన్స్ ట్రెండ్స్ సంస్థ



నవతెలంగాణ-చేర్యాల

ప్రభుత్వ పాఠశాల, కళాశాల లో చదువుతున్న విద్యార్థులలో మనోధైర్యాన్ని నింపాలనే ఉద్దేశం తో తమ వంతుగా విద్యార్థులను సన్మానిస్తున్నట్లు రిలయన్స్ ట్రెండ్స్ సంస్థ బ్రాంచ్ సేల్స్ మేనేజర్ దండు దయాకర్ తెలిపారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో తెలంగాణ ఆదర్శ ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో 2023 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభను కనబరిచి పదవ తరగతి, ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరంలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను మంగళవారం చేర్యాల మండల కేంద్రంలో ఉన్న రిలయన్స్ ట్రెండ్స్ సంస్థ బ్రాంచ్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మున్ముందు ఉత్తమ ఫలితాలను సాధిస్తారని ఉద్దేశంతో సన్మానం చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు చేర్యాల ప్రాంతంలోని చుట్టుపక్క గ్రామాల పాఠశాల, కళాశాలలో చదివి టాపర్స్‌గా నిలిచిన 30 మందిని సన్మానించినట్లు తెలిపారు. సన్మానం పొందిన వారిలో సందెల మేఘన ఎంపీసీ సెకండ్ ఇయర్ ఫస్ట్ ర్యాంకు, కే. అమూల్య బైపిసి ఫస్ట్ ర్యాంక్, బి. సౌన్య సీఈసీ ఫస్ట్, వి. దివ్య ఎంపీసీ ఫస్టియర్ ఫస్ట్, బి. అఖిల బైపిసి ఫస్ట్ ఇయర్ ఫస్ట్, ఈ. దీక్షిత సిసి ఫస్టియర్ ఫస్ట్, బి. ప్రియా పదవ తరగతి ఫస్ట్, బి. కీర్తన 10వ తరగతి సెకండ్లకు సన్మానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు స్వర్గం నర్సింలు, బ్రాంచ్ సిబ్బంది మధు, రాజేష్, ప్రశాంత్, సంధ్య శిరీష, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా ఎఫ్డీసీ చైర్మెన్ జన్మదిన వేడుకలు









నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రంలో మంగళవారం ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్,ఆత్మ కమిటీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డిల ఆధ్వర్యంలో మర్కుక్‌లో గల రంగనాయక స్వామి దేవాలయంలో ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య,మర్కుక్ సర్పంచ్ భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మర్కుక్ ప్రధాన కూడలిలో వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాందాస్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతాప్‌రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి, బాపు రెడ్డి,రాజిరెడ్డి, నర్సింలు, బాల నర్సయ్య మహేష్, అజయ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మొర్సు శ్రీనివాస్ రెడ్డి, పూడెం రాంరెడ్డి,పాపోల్ల రాజు, పుట్ట రవి, అంజనేయులు, నవీన్, బబ్బూరి శ్రీనివాస్ గౌడ్, ర్యాకం స్వామి, శ్రీకాంత్ గౌడ్ తదితరులున్నారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రజ్ఞాపూర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను యూనియన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ప్రజ్ఞాపూర్ చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ జన హృదయ నేత ప్రతాప్ మరో వందేళ్ల సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అనునిత్యం పేద, బడుగు, బలహీన, వర్గాల కోసం పనిచేసే నాయకుడని కొనియాడారు. ఆపద సంపదలలో నేనున్నానంటూ ముందుకు వచ్చే నాయకుడు ప్రతాపన్నా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, దశరథ, బద్రి, చంద్రం, అశోక్, రమేష్, తదితరులున్నారు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద రాష్ట్ర పారెస్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి జన్మదినాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 150 మందికి భోజనం పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వంటేరుపై అభిమానుల కొండంత అభిమానం

నవతెలంగాణ- గజ్వేల్



తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయనపై అభిమానం కొండంతగా మారింది. గజ్వేల్ నియోజకవర్గ నలుమూలల నుంచే కాకుండా గత ఆరు నెలల క్రితం జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో వంటేరు ప్రతాప్ రెడ్డికి ప్రచార బాధ్యతలు చేపట్టిన ప్రాంతం నుంచి కార్యకర్తలు తరలివచ్చారు. సిద్దిపేట జిల్లాలో పలు మండలాల నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు కదలి రావడం కనిపించింది. స్థానిక సీఎం మినీ క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుక వేదిక ఒక్కసారిగా ఎన్నికల వాతావరణాన్ని తలపించింది. అక్కడి నుంచి ఇంద్ర పార్క్ వరకు భారీ ఎత్తున దాదాపు పదివేల మందికి పైగా కార్యకర్తలు నాయకులు ప్రత్యేక వాహనంపై వంటేరు ప్రతాప్ రెడ్డిని తీసుకెళ్లి క్రేన్ ద్వారా ఇంద్ర పార్క్ చౌరస్తాలో కొండంత మాల వేశారు. 10 గంటలకు ప్రారంభమైన బాణాసంచాలు సాయంత్రం వరకు కూడా సీఎం మినీ క్యాంప్ కార్యాలయం ముందు కొనసాగాయి.గతంలో ఏ నాయకుని జన్మదిన వేడుకలు ఈ స్థాయిలో జరగలేదని చెప్పాలి. అంగరంగ వైభవంగా జరిగిన ప్రతాప్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు. ఉదయం 8 గంటల నుంచి వర్గల్ సరస్వతి దేవాలయలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత గజ్వేల్ పట్టణానికి చేరుకున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, జిల్లా శాఖల బ్యాంక్ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, వివిధ మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, మండల పరిషత్ అధ్యక్షులు, జెడ్పిటిసిలు, సర్పంచులు, వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, పార్టీ నాయకులు గుంటుక రాజు, తోట శ్రీనివాస్, హనుమంత రెడ్డి, కిషన్ రెడ్డి. హైమద్, మనోనాబాద్ సర్పంచ్ చిక్కుల మహిపాల్ రెడ్డి, అల్వాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు విడివిడిగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానం, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఏదేమైనా గజ్వేల్‌లో బుధవారం జరిగే సంత కన్నా ఈ జన్మదినం వేడుకలకు కదిలి వచ్చిన కార్యకర్తలు నాయకులు అభిమానులను చూస్తే మంగళవారమే సంతగా మారింది.

తెలంగాణలోనే అత్యధిక పెన్షన్

- జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి
- కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-చేర్యాల

దేశంలోనే అత్యధిక పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. దివ్యాంగులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు అదనంగా వెయ్యి రూపాయలు కలిపి రూ.4016 చేసిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి చేర్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూళిమిట్ట మండలాలకు చెందిన దివ్యాంగులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పూలు, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రూ. 516 పెన్షన్ అందిస్తే తమ ప్రభుత్వం 4016 రూపాయలు పెన్షన్ అందించి దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో 100 సీట్లు సాధించి బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, ఆ వెంటనే సీఎం కేసీఆర్ దేశవ్యాప్తంగా తన పర్యటనలు చేసి ఎర్రకోటపై గులాబీ జెండా ఎగురవేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి- శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి,చేర్యాల, మద్దూరు ఎంపీపీలు ఉల్లంపల్లి కరుణాకర్, బద్ధి పడగ కృష్ణా రెడ్డి, కొమురవెళ్లి జెడ్పిటిసి సిలువేరు సిద్ధప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం చేర్యాల మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, చేర్యాల, మద్దూరు, కొమురవెళ్లి మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు అనంతుల మల్లేశం, గీస బిక్షపతి, మంద యాదగిరి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, పచ్చి మడ్ల సతీష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, శివ గారి అంజయ్య, యాట బిక్షపతి పాల్గొన్నారు.

నామమాత్రంగా సాగిన సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రజా సమస్యలపై వాడి వేడిగా జరగాల్సిన సిద్దిపేట అర్బన్ మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగానే ముగిసింది. మంగళవారం సిద్దిపేట ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన అర్బన్ మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు, మండలంలోని ఆయా శాఖ అధికారులు సమయపాలన పాటించకపోవడంతో సభ ఆలస్యంగా మొదలైంది. సభ ప్రారంభమైన తర్వాత కూడా కొంతమంది ప్రజాప్రతినిధులు అధికారులు ఫోన్లో చూస్తూ సమావేశం పట్ల కొంత నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అనంతరం సమావేశంను ఉద్దేశించి ఎంపీపీ సవితా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సాలలో భాగంగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, అధికారులు చక్కగా కృషి చేసి కార్యక్రమాలను విజయవంతం చేశారన్నారు. ఆయా గ్రామాలలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసుకునేలా చూడాలని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పనులన్నీ సంపూర్ణంగా పూర్తి చేయాలని సూచించారు. వైస్ ఎంపీపీ ఎల్లం మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని పని చేయాల్సింది పోయి పని భారాన్ని మొత్తం సర్పంచుల మీద ప్రజా ప్రతినిధుల మీదనే వేయడం సరికాదన్నారు. గత సంవత్సరం చెరువులను నింపి ఈ సంవత్సరం చెరువులలోకి నీరును ఎందుకు వదలలేదని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జీడిపల్లి కమలాకర్ రావు సభను ఉద్దేశించి ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీపీ శ్రీనివాసరావు సర్పంచుల పోరం అధ్యక్షులు కమలాకర్ రావు, సర్పంచులు కొమ్ము రాజయ్య, జయశ్రీ రమేష్, కల్పనా నర్సింలు, ఎంపీటీసీలు బోనాల రంగం, పంచాయతీ కార్యదర్శులు బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చాక మహిళల అభివృద్ధి

- మహిళల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు
- దశాబ్ది ఉత్సవాలలో మహిళా ప్రజా ప్రతినిధులు
- మహిళా సంక్షేమ దినోత్సవ మున్సిపల్ చైర్మన్
- కార్యక్రమానికి హాజరైన అంగన్వాడీ, ఐకెపి, మెప్మా మహిళా సంఘాల నాయకులు



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే మహిళలు అన్ని రంగాలలో ముందంజలోకి వెళ్తున్నారని మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో ఐకెపి, అంగన్వాడి, మెప్మా మహిళా సంఘాలతో మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం మహిళలు అన్ని రంగాలలో రాణించడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తూ ఆర్థికంగా ఎదగడానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో తోడ్పాటు అందించిందన్నారు. గర్భవతులను బాలింతలను చిన్నపిల్లలకు పోషక ఆహారాలు అందించడంలో, ఆరోగ్య వివరాలు చెప్పడంలో అంగన్వాడీలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోనే మహిళలకు పూర్తి న్యాయం జరుగుతోందని రాజకీయంగా కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. దశాబ్ది కాలంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ ముందుకు దూసుకు వెళ్తోందని అందులో మహిళలను కూడా భాగస్వామ్యులను చేయడం స్వాగతించదగ్గ విషయమన్నారు. అనంతరం మహిళా ప్రజా ప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజిత వేణుగోపాల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీరామ్ రెడ్డి, సిడిపిఓ రమాదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభ, ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ తుపాకుల బాల్ రంగం, రూరల్ ఎంపీపీ శ్రీదేవి, ఏపీఎం మహిపాల్ రెడ్డి, నియోజకవర్గంలోని ఆయా మండలాల గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-మద్దూరు



ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షానికి పూర్తిగా పంట నష్టపోవడంతో పాటు పంట పెట్టుబడికి ఎక్కడ అప్పు పుట్టకపోవడంతో ఓ యువ రైతు మనోవేదనకు గురై తన వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఇజ్జగిరి శేఖర్ (33) తనకున్న ఆరు ఎకరాల వ్యవసాయ భూమిలో వరి చేను సాగు చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల కురిసిన వడగళ్ల వర్షానికి పంట పూర్తిగా నష్టపోయారు. పంట పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని అనేకసార్లు మనోవేదనకు గురయ్యేవాడని గ్రామస్తులు తెలిపారు. పంట నష్టపోవడంతో పాటు మళ్ళీ పంట పెట్టుబడికి ఎవరు పెట్టుబడి సాయం చేయకపోవడంతో మనోవేదనకు గురై తన వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జిల్లా జగదీష్ తెలిపారు

ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య

ఎంపీపీ కొత్త పుష్పలతకిషన్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చాకే తెలంగాణలో ప్రభుత్వ బడుల రూపురేఖలు మారాయని, ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన విద్య అందుతుందని ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అన్నారు. దుబ్బాక మండల వనరుల కేంద్రంలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను ప్రభుత్వ పాఠశాలల సిబ్బందికి ఆమె మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుబ్బాక మండలానికి 24 వేల పాఠ్య పుస్తకాలకుగాను 19 వేల పాఠ్యపుస్తకాలు వచ్చాయని అతి త్వరలోనే మిగిలిన 5 వేల పాఠ్య పుస్తకాలు కూడా రానున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు మన ఊరు-మనబడి పేరుతో ఎన్నో రకాల అధునాతన సౌకర్యాలను ఏర్పరచుకొని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో వేల రూపాయలు ఖర్చు చేసే బదులు ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాలతో మెరుగైన మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు చక్కని విద్యను అందించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో బోధన, ప్రైవేటు పాఠశాలల బోధనకు దీటుగా మారిందని, ఈ సందర్భంగా ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. జిల్లా మంత్రి హరీష్ రావు ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రంలో ఈసారి పదవ తరగతి ఫలితాల్లో సిద్దిపేట జిల్లా రెండవ స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ చింతల జ్యోతి, పిఎసిఎస్ చైర్మన్ షేర్ల కైలాష్, మండల విద్యాధికారి ప్రభుదాస్, ప్రధానోపాధ్యాయులు గాజుల రామచంద్రం, సత్యనారాయణరెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

16వ తేదీ నుంచి పాలిసెట్ కౌన్సిలింగ్

నవతెలంగాణ-నంగునూరు : పాలిసెట్-2023 అడ్మిషన్లకు మొదటి విడత కౌన్సిల్సింగ్ ఈ నెల 16వ తేదీని నుంచి ప్రారంభిస్తున్నట్లు రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్య నారాయణ తెలిపారు. నంగునూరు మండలం రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందన్నారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు ప్రాసెసింగ్ ఫీజు (ఎస్సీ, ఎస్టీ రూ.300, ఇతరులు రూ.600) చెల్లించి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

నేడు కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో నిర్వహిస్తున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు తెలిపారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నెరవేర్చ బోయే హామీలను మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో ప్రజలకు వివరిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, రైతులు, యువకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితం

ఎడ్యుకేషన్ హబ్‌రోడ్‌పై స్పీడ్ బ్రేకర్స్

నవ తెలంగాణ- గజ్వేల్

ఎడ్యుకేషన్ హబ్ వద్ద ఫీడ్ బ్రేకర్‌ను వేయాలని గతి కొన్ని రోజులుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించింది. దాని ఫలితంగా స్పీడ్ బ్రేకులు వేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే బాలుర బాలికల సౌదాల రోడ్‌పై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. 'గతంలో అనేక సార్లు ఎడ్యుకేషన్ హబ్ రోడ్ పై స్పీడ్ బ్రేకర్స్ లేని కారణంగా ప్రమాదాలు జరిగాయి. విద్యా కేంద్రంగా మారిన ఆ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో స్పీడ్‌గా వెళ్లే వాహనాల వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. కాబట్టి వేల సంఖ్యలో వెళ్ళే విద్యార్థుల ప్రమాదాలు అరికట్టాలని ఎడ్యుకేషన్ హబ్ రోడ్ పై స్పీడ్ బ్రేకర్స్ వేయించాలని స్థానిక అధికారుల దృష్టికి ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ తీసుకెళ్లింది. గజ్వేల్ ఏరియా డెవలప్మెంట్ అధికారి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందచేసింది.

ఐటీఐలో అడ్మిషన్లకు 19 వరకు గడువు పొడిగింపు

నవ తెలంగాణ-దుబ్బాక

ఐటీఐ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం ఈనెల 19వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు దుబ్బాక ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ కోర్సులు పూర్తిచేసిన వారికి అద్భుత ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. www.iti.telangana.gov.in అనే వెబ్ సైట్ లో పదవ తరగతి మెమో, టిసి, బోనఫైడ్, కుల, ప్రాంతీయ ధ్రువీకరణ పత్రాలతో పాటు అభ్యర్థి ఫోటోను వెబ్ సైట్ లో పొందుపరచాలన్నారు. మరిన్ని వివరాలకు దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో సంప్రదించాలన్నారు.

నేడు దుబ్బాకలో వైద్య ఆరోగ్య దినోత్సవం

నవతెలంగాణ-తొగుట

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవం నిర్వహించబడుతుందని డాక్టర్ రాధాకిషన్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా దుబ్బాక పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడుతున్న వైద్య ఆరోగ్యశాఖ దినోత్సవ కార్యక్రమానికి ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఏఎంసీ, పీఏసీఎస్ చైర్మన్, మండల కో ఆప్షన్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ పాలకవర్గం సభ్యులు అందరు కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

గుండెపోటుతో హరిత సైనికుడి మృతి

నవతెలంగాణ-మద్దూరు

గుండెపోటుతో హరిత సైనికుడు మృతి చెందిన సంఘటన దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఆ గ్రామానికి చెందిన మంక్యానాయక్ (45) రోజువారీగా చెట్లకు నీళ్లు పట్టుకుని వెళ్తున్న సమయంలో ఉదయం 9.30 గంటలకు గుండెపోటుతో కుప్పకూలిపోవడంతో స్థానికులు వెంటనే రామవరం ఆసుపత్రికి అతన్ని తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. మృతునికి నలుగురు కుమార్తెలు, భార్య ఉన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే కొండాపూర్, హనుమతండా సర్పంచ్‌లు, బాదావత్ రేఖ, జాటోత్ రేణుక, ఈసీ పరశురాం, టి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అశోక్, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో భగీరథ పనుల పరిశీలన

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

పోతారం ఎస్ గ్రామంలో మిషన్ భగీరథలో తాగునీటి సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే సతీష్ కుమార్ దృష్టికి రావడంతో మిషన్ భగీరథ డి ఈ ఈ రుహీన తస్నీన్ ని వెంటనే తాగునీటి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించగా మంగళవారం పోతారం ఎస్ గ్రామంలో సర్పంచ్ బత్తిని సాయిలు, ఎంపిటిసి శ్రీనివాస్ తో కలిసి మిషన్ భగీరథ అధికారులు నీటి సమస్యలను పరిశీలించారు.

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

నవ తెలంగాణ కొమురవెల్లి

పాఠశాలల ప్రారంభంలో నే జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.శ్రీనివాస్ రెడ్డి మండలంలోని పలు పాఠశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్థానిక ఎంఈఓ పి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మండల కేంద్రంలో ఉన్న ఉన్నత పాఠశాల తనిఖీ అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై బడిబాట కార్యక్రమం సందర్భంగా ఎన్రోల్మెంట్ పై సమీక్ష జరిపారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించి వంటగది తో పాటు స్టోర్ ను పరిశీలించారు. ఈ సంవత్సరం విద్యార్థినీల సంఖ్య పెంచాలని ఉపాధ్యాయినీలకు సూచించారు.

ప్రాథమిక పాఠశాల నెంబర్-2 ప్రారంభం

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో గల బస్తీ దవాఖానా "52 వ బ్లాక్ లో ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాల నెంబర్-2" స్కూల్ ను మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఇంతకుముందు 12 వ వార్డులోని యాదవ సంఘంలో కొనసాగిన ఈ స్కూలును ఇకనుంచి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం లో కొనసాగిస్తామని మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ తెలిపారు.ఇక్కడ నివాసముంటున్న వారు తమ చిన్నారులను 1 -5 వ తరగతుల వరకు ప్రవేశాలు చేయించాలని కోరారు.13,14 వార్డుల కౌన్సిలర్లు ఆస సులోచన,ఆస యాదగిరి,కో- ఆప్షన్స్ సభ్యుడు ఆస స్వామి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి,బి.ఆర్.ఎస్ నాయకులు బట్టు ఎల్లం ఉన్నారు.

ఆధ్యాత్మికతను ఒడిసి పట్టిన నేల సిద్దిపేట

మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ వర్గల్



వర్గల్ విద్యాసరస్వతీ క్షేత్రంలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కంచికామకోటి పీఠం వారి సర్వ శంకరమఠాన్ని కంచిపీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య విజయేంద్ర సరస్వతి స్వామి, రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు గారు మాట్లాడుతూ కంచిపీఠాధిపతుల ఆదేశంతో వర్గల్ లో శంకరమఠం రికార్డ్ సమయంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రకృతి రమణీయతతో ఆధ్యాత్మిక భావాలు వ్యాప్తి చేయడంలో వర్గల్ దేవాలయం ఒక మోడల్ గా నిలుస్తోంది.

చంద్రశేఖర శర్మ సిద్ధాంతి కృషి అనితరసాధ్యం

త్వరలో మర్పడగ క్షేత్రంలో కూడా శంకరమఠాన్ని నిర్మించి సనాతనధర్మ వ్యాప్తికి కేంద్రంగా తీర్చిదిద్దుతాం. సిద్దిపేటలో కంచిపీఠాధిపతుల శోభాయాత్ర నిర్వహిస్తాం. గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ రవాణాశాఖ మంత్రి గా ఉన్నప్పుడు కంచిస్వాములు సిద్దిపేట సందర్శించి భోగేశ్వరాలయ పునరుద్ధరణ సంకల్పం చేశారు. ఇప్పుడు పునరుద్ధరణ జరిగిన భోగేశ్వరాలయ సందర్శనకు వచ్చే పర్యటనలో స్వామి వారిని ఆహ్వానిస్తున్నాం. కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య విజయేంద్ర సరస్వతి స్వామి వారు మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు.సనాతన ధర్మ పరిరక్షణ కోసం చేస్తున్న కార్యక్రమాలు చేయడం ముదావహం శంకరమఠాల ద్వారా ధర్మప్రచారం విరివిగా జరగాలి. రాజకీయ నాయకత్వంతో పాటు ఆధ్యాత్మిక నాయకత్వం చాలా అవసరం. వేదసంరక్షణ గోసంరక్షణ సంస్కృతి పరిరక్షణకు ఆధ్యాత్మిక నాయకత్వం అవసరం హరీష్ రావు ప్రజాభిమానం ఉన్న సంస్కారవంతమైన నాయకులు కార్యక్రమం లో యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి, రాజశేఖర్ శర్మ ,డాక్టర్ చెప్పెల హరినాథశర్మ, వంటేరు ప్రతాప్ రెడ్డి, మాదాసు శ్రీనివాస్, ఎన్.సి.రాజమౌళి,జడ్పీటీసీ బాలమల్లల్లు యాదవ్,ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి,మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యా సరస్వతి మాతను మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూలిమిట్ట మండలాలతో కూడిన చేర్యాల ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వాసవి గార్డెన్ లో మంగళవారం జేఏసీ సమావేశం నిర్వహించారు. అనంతరం జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ,రూరల్,మద్దూరు,దూలిమిట్ట మండలాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చేర్యాల పట్టణ కన్వీనర్ గా తాడెం ప్రశాంత్, చేర్యాల రూరల్ కమిటీ కన్వీనర్ గా బొమ్మగోని అంజయ్య, మద్దూరు మండల కన్వీనర్ గా ఎండీ. తాజ్ మహ్మద్, దూలిమిట్ట మండల కన్వీనర్ గా బండి చంద్రం, యూత్ కన్వీనర్ గా బిజ్జ రాము ను ఎన్నుకున్నట్లు పరమేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పది రోజుల్లో గ్రామ కమిటీలు కూడా ఏర్పాటు చేసి, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో సకల జనుల సమ్మె పోరాటం తరహాలో రెవెన్యూ డివిజన్ సాధనకై పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ వైస్ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, గురువయ్య గౌడ్, ఆలేటి యాదగిరి, తాడెం వెంకటస్వామి, పోతుగంటి ప్రసాద్,గద్దల మహేందర్, మిట్టపల్లి నారాయణరెడ్డి, బండి సుదర్శన్,శెట్టిపల్లి సత్తిరెడ్డి, మండలాల అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి

నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న పెద్దల మాటలను కుమార్ అక్షర సత్యం చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సామాజిక సేవ కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బొమ్మకల్ గ్రామానికి చెందిన గాలిపెల్లి కుమార్ ఇప్పటి వరకు 48 సార్లు రక్తదానం చేశారు.150 మందికి పైగా కోవిడ్ వాళ్లకు ప్లాస్మా అందించి ప్రాణాలు కాపాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రాణాపాయ స్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న అనేక మందికి రక్త దానం చేస్తూ చేయిస్తూ తన మిత్రులతో తోటి వారితో చేయిస్తూ ఎందరో ప్రాణాలు నిలుపుతున్నాడు. ఫోన్ చాలు చేస్తే ఎక్కడ ఉన్నా రక్త దానం చేస్తూ చేయిస్తూ ఇప్పటి వరకు ఆరు వేలమందికి పైగా ప్రాణాలు కాపాడాడు. రక్త దాన చేతన్య యుద్ధం లో నేను సైతం అంటూ ప్రతి ఇంటిలో రక్త దాతను తయారు చేసే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. చిరంజీవి ఆక్సిజన్ బ్యాంక్ ద్వారా 159 మందికి ఉచితంగా ఆక్సిజన్ అందించి ప్రాణాలు కాపాడారు.

హాస్టల్ సీట్ల భర్తీ కోసం తీసుకొచ్చిన ఆన్లైన్ వ్యవస్థను రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు అరవింద్

నవతెలంగాణ కొండపాక



ఈ విద్యా సంవత్సరంలో హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు సీట్ల భర్తీ కోసం ఆన్లైన్ వ్యవస్థను తీసుకురావడం సరికాదని దీనిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ బీసీ వెల్ఫేర్ ఇంచార్జ్ మురళికి ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ బీసీ హాస్టల్ లో విద్యార్థులు చేరడానికి మంత్రి గంగుల కమలాకర్ తీసుకొచ్చిన ఆన్లైన్లో అప్లై విధానాన్ని తప్పు పట్టారు. ఎంతోమంది విద్యార్థులు వేరే జిల్లాల నుంచి వచ్చి ఈ జిల్లాలో చదువుకుంటున్నారు, ఈ విధానాన్ని తీసుకోవడం వల్ల ఇలాంటి విద్యార్థులకు ఎంతో నష్టం జరుగుతుందని తెలియజేశారు.ఈ విధానాన్ని పెట్టిన రద్దు చేయాలి లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అందరం కార్యక్రమం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధురగు తదితరులు పాల్గొన్నారు

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ కొండపాక

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుకునూర్ పల్లి మండలం మెదిన్ పూర్ గ్రామ శివారు లోని అటవి ప్రాంతంలో చోటుచేసుకుంది. కుకునూర్ పల్లి ఎస్ ఐ పుష్పరాజు తెలిపిన వివరాల ప్రకారం... మెదిన్‌పూర్ గ్రామానికి చెందిన గడ్డం మల్లయ్య(50) గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండే వాడు. సోమవారం సాయంత్రం ఇంట్లో నుండి వెళ్లగా కుటుంబం సభ్యులు ఇంటికి రాలేదని వేతకగా మంగళవారం మెదిన్ పూర్ గ్రామ శివారు లోని అటవి ప్రాంతంలో ఉన్నదని తెలిసింది. అక్కడ పురుగుల మందు తాగి విగితజీవిగా పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి



నవ తెలంగాణ రాయపోల్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 12వ రోజు మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. సోమవారం దుబ్బాక నియోజకవర్గం కేంద్రంలో ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా దుబ్బాక నియోజకవర్గం లోని మండలంలో పనిచేస్తున్న మహిళా అధికారులకు ప్రజా ప్రతినిధులకు సన్మానం చేశారు దానిలో భాగంగానే రాయపోలు మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న భాగ్యలక్ష్మి ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎంపిక చేసి మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా సన్మానం చేసి సర్టిఫికెట్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరు అనిత శ్రీనివాస్, ఏఎంసీ చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి, ఎంపీడీవో మున్నయ్య, ఎంపీఓ లక్ష్మీనారాయణ, సర్పంచులు మౌనిక రాజిరెడ్డి, శోభారాణి, సంధ్యారాణి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్పూర్ గ్రామంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ సిద్దోగం ఘనంగా నిర్వహించారు. ఈ ఎల్లమ్మ సిద్దోగ మహోత్సవానికి మంగళవారం మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అమ్మవారి కరుణ కటాక్షాలు దుబ్బాక నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పాడి పంటలు సుభిక్షంగా పండాలని ఆకాంక్షించారు. అంతక ముందు ఎంపీని గౌడ సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో ఎంపీ వెంట మండలపార్టీ అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ ,గంభీర్ పూర్ సర్పంచ్ కరికే భాస్కర్, కొత్త కిషన్ రెడ్డి, గంభీర్పూర్ గౌడ సంఘం నాయకులు ఉన్నారు.